

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 24 మార్చి 2025    14 పేజీలు


# కాపాడమంటే కడతేర్చుతున్నారు..!



- రోగుల ప్రాణాలకు భరోసా కరువు
- కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయి ఫీజులు
- అత్యవసర చికిత్సకు అరకొర సౌకర్యాలు
- వివాదాస్పదమవుతున్న పలు ప్రైవేటు ఆసుపత్రుల తీరు

సూర్య జగిత్యాల ప్రతినిధి

ప్రాణాపాయ స్థితిలో కాపాడమని ఆసుపత్రిలో చేరితే అరకొర సౌకర్యాలతో చికిత్సలు చేసి రోగులను కడతేర్చుతున్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రుల్లో రోగులను చేర్పించిన కుటుంబ సభ్యులు భారం దేవుడిపై వేయాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. సారి.....కావాలని చేయలేదు, ఇలా జరుగుతుందనుకోలేదు, చేయవలసిన ప్రయత్నాలు అన్నీ చేశాం, అయినా ప్రాణాలు దక్కలేదు, మిగతా డబ్బులు చెల్లించి మృతదేహాన్ని తీసుకెళ్లండి.....ఇది జగిత్యాలలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో పరిపాటిగా జరుగుతున్న నిత్యకృత్యం.

2లో

# రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..



- కాంగ్రెస్ బీజేపీ దొందు దొందే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఏడాది మొత్తం రజతోత్సవ వేడుకలు
- ఏప్రిల్ 27న ఆవిర్భావ సభకు అందరూ కదిలి రావాలని పిలుపు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



# దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?

- లిక్కర్ దొంగలంతా ఒకే చోట జమై మోదీపై దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నరు
- 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేశారు
- బీఆర్ఎస్ దొంగ నోట్లను ముద్రించింది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

దేశ జీడీపీకి, డీలిమిటేషన్ కు ఏం సంబంధం?.. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడ ుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమర య్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ పాల్గొని మాట్లాడుతూ స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకు న్నారు" అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై (మిగతా 2లో)




# ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంది

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తమ ప్రభుత్వం రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్యానికి కట్టుబడి పని చేస్తోందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం తరపున కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తమతోపాటు



సమాజం బాగుండాలన్న కోరికతో పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస (మిగతా 2లో)





# కాపాడమంటే కడతేర్చుతున్నారు....!

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పలు ప్రైవేటు ఆసుపత్రులు పైకి చూడటానికి ఆధునిక హంగులు కలిగి ఉంటున్నాయి. అయితే వీటిలో అత్యవసర చికిత్సకు పూర్తి స్థాయి సౌకర్యాలు లేకపోవడం వల్ల రోగులు ఎంతో మంది మృత్యువాత పడుతున్నారు. ఇదేమని రోగి బంధువులు ఆందోళనకు దిగితే మొదట వారిని భయభ్రాంతులకు గురి చేసి, తర్వాత కాంప్రమైజ్ ధోరణితో లోలోపల సెటిల్మెంట్ చేసుకుంటు న్నారు. కాని వైద్యుల చికిత్సలో నిర్లక్ష్యం కారణ గా మరణించిన కేసుల్లో ఇప్పటివరకు జిల్లాలో ఒక్క ఆసుపత్రి యాజమాన్యంపై కూడా చర్యలు లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో సుమారు 100 ప్రైవేటు ఆసుపత్రులు ఉండగా ఇందులో చాలా వరకు అరకొర వసతులతోనే కొనసాగుతున్నాయి. సుమారు 6 నెలల క్రితం జగిత్యాల పట్టణంలోని గొల్లపల్లి రోడ్డులో గల ఓ సీనియర్ శస్త్ర చికిత్స నిపుణుడి ఆసుపత్రిలో వైద్యం వికటించి రోగి మృతి చెందిన సంఘటన అప్పట్లో ఆ వైద్యునికి అపఖ్యాతి తీసుకువచ్చినట్టు చర్చ కొనసాగింది.

**మహిళ ప్రాణాలు తీసిన "ఎల్లలు" లేని నిర్లక్ష్యం**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఇటీవల ఓ మహిళకు ఆపరేషన్ చేసి గర్భ సంచిని తొలగించారు. అయితే ఆపరేషన్ థియేటర్ లోనే మహిళ ఆపరేషన్ వికటించి అపస్మారక స్థితికి చేరుకుంది. ఆ సమయంలో వెంటిలేటర్ ఉండి ఉంటే మహిళ ప్రాణాలతో ఉండేదన్న వాదన వినిపిస్తుంది. అత్యవసర చికిత్సలో ముఖ్యమైన వెంటిలేటర్ సౌకర్యం కూడా ఈ ఆసుపత్రిలో లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళ ను మరో ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడ చికిత్స అందక కరీంనగర్ కు తరలించారు. ఈ తతంగానికి సుమారు 6 గంటలు గడిచిపోగా ఈలోగా మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటన నలో ఆసుపత్రి యాజమాన్యం "ఎల్లలు" లేని నిర్లక్ష్యం వహించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆపరేషన్ జరిగిన సమయంలో శస్త్ర చికిత్స నిపుణులు ఉంటే మహిళ బ్రతికి బయట పడేదని అభిప్రాయాలు వ్యక్తం అవుతు న్నాయి. కాగా ఈ ఆసుపత్రి ప్రధాన వైద్యుడు ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు వివిధ రకాల సహాయం అందిస్తున్నట్టు ప్రచారం చేసుకోవడమే తప్ప తన స్వంత ఆసుపత్రిలో అసౌకర్యాలను పట్టించుకోడని విమర్శలు వినిపిస్తున్నాయి. జంబి గద్దె సమీపంలో నుండి తన స్వంత భవనంలోకి కొద్ది సంవత్సరాల క్రితం మార్చినప్పటికీ ఆసుపత్రిలో అసౌకర్యాల లేమి స్పష్టంగా కనిపిస్తుందని పలువురు రోగులు ఆరోపి స్తున్నారు. ఎంతసేపు సేవా దృక్పథంతో పని చేస్తున్నానని నమ్మించడం కోసం సమాజంలో వివిధ కుటుంబాలకు ఉచితంగా చికిత్సలు చేసి సామాన్యుల నుండి కార్పొరేట్ స్థాయి ఫీజులు వసూలు చేస్తుంటాడని విమర్శలున్నాయి. అంత కాకుండా ప్రసార మాధ్యమాల్లో తన "మనుషుల" ద్వారా సేవ పేరుతో స్వంత డప్పు కొట్టించుకుని ప్రముఖులను ఆకర్షిస్తుంటాడని జిల్లాలో బహిరంగంగానే ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు సైతం ఈ ఆసు పత్రి వైపు కన్నెత్తి కూడా చూడరని సమా చారం. ఇంకేముంది అరకొర అసౌకర్యాల మధ్య ఆసుపత్రిని కొనసాగిస్తూ బిల్లుల వసూళ్లలో మాత్రం కాంప్రమైజ్ లేకుండా తీసుకుంటుం టారని జిల్లాలో చర్చ జరుగుతుంది. ఇలాంటి ఆసుపత్రులు జిల్లాలో ఇంకా ఎన్నో ఉన్నప్పటికీ వాటిలో రోగుల ప్రాణాలు కోల్పోయే సంఘట నలు ఉంటే తప్ప విషయం బయటకు పొక్కడం లేదు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ప్రైవేటు ఆసుపత్రుల్లో సౌకర్యాలను బట్టే బిల్లుల వసూలు జరుగుతున్నాయా లేక లేని సౌకర్యాలను ఉన్నట్టు చూపి రోగుల నుండి బిల్లులు గుంజు తున్నారా అనే కోణంలో విచారణ జరిపి జిల్లా ప్రజలకు పారదర్శకంగా వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?

***(మొదటి పేజీ తరువాయి)***

మండిపడ్డారు. "నిన్న చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ(%+తీశీం ఎశీఎవర్‌ఇఎ జూతీశీఎఒఇ%)లో వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?" అని ఫైర్ అయ్యారు. టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా.... మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా. మీకోసం కొట్లాడేదీ, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను



రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం. తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. కానీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబ పాలనతో సర్వ నాశనమైంది. గతంలో కేసీఆర్ మనుషులు బీదర్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రించారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ ను మూసివేసేందుకు మన రాష్ట్ర పోలీసులు వెళితే... ఒత్తిడి తెచ్చి అక్కడికి వెళ్లకుండా చేశారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో పంచిన నోట్లన్నీ దొంగ నోట్లే. బీఆర్ఎస్ పాలన పీడ విరగడ కావాలని ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే ఏం ఒరిగింది? కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల్లో మునిగిపోయిందని చెప్పిన రేవంత్ రెడ్డి అయినప్పటికీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను తీర్చడంతోపాటు 6 గ్యారంటీలను కూడా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కానీ ఏమైంది? 15 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా వంచిస్తూనే ఉన్నరు. విద్యాశాఖకు అసలు మంత్రి కూడా లేదు. ఆయనే ఆ శాఖ మంత్రిగా ఉన్నా టీచర్లకు ఒరిగిందేమీ లేదు. తపస్ నాయకులు కూడా టీచర్ల సమస్యలపై, ప్రజల కోసం పోరాడండి. ఉద్యోగం కోల్పోతే వాళ్లకే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం. ఎందుకంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే తేలిపోయింది అని అన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ చేసిన మోసాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. నిన్న అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో రుణమాఫీని పూర్తిగా అమలు చేసినట్లు ప్రకటించారు. ఇది చూసి ఇంత మోసమా? అంటూ రైతులంతా కాంగ్రెస్ ను బండబూతులు తిడుతున్నరు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2 లక్షల రుణమాఫీ అర్హుల జాబితా 42 లక్షలు. వీరందరికీ రుణమాఫీ కావాలంటే 31 వేల కోట్ల రూపాయలు కావాలి. కానీ ఇప్పటి వరకు 25 లక్షల 35 వేల మందికి 20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. మరి మిగిలిన 16 లక్షల 65 వేల మంది పరిస్థితి ఏంటి? వీళ్లకు రుణమాఫీ కావాలంటే రూ.10 వేల కోట్లు కావాలి. కానీ వీళ్లకు నయాపైసా చెల్లించకుండా రుణమాఫీ పూర్తయిందని అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించడం సిగ్గు చేటు. లక్షల మంది రైతులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర్లో పడ్డాయి అని అన్నారు.

# ఉగాది ఉత్సవాలకు మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రతి ఉగాది కి నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆలయ ఈవో కోసన కాంతరెడ్డి ఆహ్వాన పత్రం ఆదివారం అందజేశారు. ఈ నెల 30న ఆదివారం రోజున విశ్వావసు నామ సంవత్సర తెలుగు వారి నూతన సంవత్సరం వేడుకలు ఆదివారం స్వామి ప్రాంగణంలో జరగనున్నాయి. నిత్యారాధన అభిషేకం, అదే రోజు ఉగాది ప్రసాద వితరణ, ఉదయం 11.00 గంటలకు పంచాంగ శ్రవణం నిర్వహించబ డుతుందని ఈవో కాంత రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద చార్యులు తెలి పారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు తప్పనిసరిగా హాజరు కావాలని మంత్రి శ్రీధర్ బాబును వారు కోరారు.



# రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఖచ్చితంగా మన రోజు వస్తుందని... తెలంగాణలో పోలీసులు దొంగలను పట్టుడు మరిచిపోయి సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే పట్టుకుని ఇబ్బంది పెడుతున్నారని ,అలాంటి పోలీసులను వదిలి పెట్టం అని వారి పేర్లు రాసి పెట్టుకుంటున్నాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రం ఆదివారం ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా బీఆర ఎస్ శ్రేణులు కేటీఆర్ కు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ఏ రైతును కదిలించినా కళ్లల్లో నీళ్ళు వస్తున్నాయని, ఇవాళ రైతులకు కేసీఆర్ గుర్తొస్తున్నాడని బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ బిజెపి దొందు దొందే అని నక్క కథలా కాంగ్రెస్ బిజెపి రెండు తెలంగాణ ప్రజలను మోసం చేశాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రాజ్యం, పోలీసుల రాజ్యం అని అన్నారు. భారత ప్రభుత్వం ఆదేశాలను పాటించి దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించాయని, కుటుంబ నియంత్రణ పాటించిన పాపానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎక్కడెక్కడైతే జనాభా తగ్గిందో అక్కడ సీట్లు తగ్గిస్తామంటోందని అన్నారు. బీజేపీ మోదీ అయోధ్య తలంబ్రాల పేరిట సెంటిమెంట్ పూసిన్రు అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ని ఏడదిగినా శివం, శవం ముచ్చట తప్ప వేరే లేదని ఆయనతో అంతకు మించి అయ్యేది ఏమి లేదని అన్నారు. రాష్ట్రంలో బడి కట్టినా, గుడి కట్టినా బీఆర్ఎస్ నాయకులే కట్టారని అన్నారు.పదేళ్లలో అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్నాడని అన్నారు. కాంగ్రెస్ తెలంగాణలో దోచి ఢిల్లీకి కట్టబెడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ మీద ద్వేషం, అసూయ, ఆశ అనే అంశాలను ప్రయోగించి దుష్ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గడ్డ కరీంనగర్ అని, తెలంగాణ సెంటిమెంట్ లేదన్న రోజున కేసీఆర్ ను రెండు లక్షల మెజారిటీతో గెలిపించి తెలంగాణ వాదాన్ని నిలబెట్టిన గడ్డ కరీంనగర్ అని గుర్తు చేశారు. గత పదిహేను నెలలుగా అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తున్న ప్రతిపక్షం బీఆర్ఎస్ అని అన్నారు. ఈ ప్రభుత్వం 5 డీఏలు బాకీ ఉందని, 16 నెలల్లో 6 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని యువత బాధ పడుతోందని తెలిపారు. ఈ ఏడాది మొత్తం రజతోత్సవం చేసుకుందామని, ఏప్రిల్ 27న ఆవిర్భావ సభకు అందరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంది

***(మొదటి పేజీ తరువాయి)***



దీక్షను పాటిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఇలాంటి పండుగలు మరింత ఘనంగా జరపాలని అధికారులకు సూచించారు. ఈద్ వేడుకలకు ఇలాంటి లోపాలు లేకుండా ఘనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు విజయవంతం అయ్యేలా ముస్లింలు ప్రార్థించాలని కోరారు. ఈనెల 25న ముఖ్యమంత్రి హైదరాబాదులో ఇఫ్తార్ విందులో పాల్గొంటారని అన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు, తాను కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో జిల్లాను మరింత అభివృద్ధి పరుస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి మాట్లాడుతూ కరీంనగర్ లో ఎటువంటి భేద భావాలూ లేకుండా అందరూ కలిసి ఉంటారని అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ఈద్గాలు మసీదుల వద్ద అవసరమైన ఏర్పాటు చేస్తామని తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ ఐపీఎస్ వసుంధర, ఆర్డీవో మహేశ్వర్, టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రావు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
సోమవారం 24 మార్చి 2025


# రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి ఎజెండా

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

భారత రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి ప్రధాన ఎజెండా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కె కన్వెన్షన్ హాల్ లో ఏఐసీసీ,పిసిసి పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అమలు పై రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లకు పైగా వస్తే రాజ్యాంగాన్ని మార్చేసేదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్న ఆయన స్వతంత్ర స్వేచ్ఛ ఫలాలను భారత దేశంలోని అందరికీ అందేలా చూడాలన్నారు.తమ నాయకుడు రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టి దేశంలో ఉన్న వివక్షను రూపంపడం కోసం కృషి చేస్తున్నారని,దేశంలో పేద ప్రజలకు ఉపయోగ పడే ప్రతి పథకాన్ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. బీజేపీ గత 10 సంవత్సరాల పాలనలో పేదలకు ఉపయోగ పడే ఒక్క పథకం కూడా




అమలు చేయలేదన్న ఆయన,బీజేపీ విది విధానాలు ఎండ గడుతూ ముందుకు పోవాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని,బీసీ కులగణన చేసి బీసీ ల జనాభా 56.36 శాతం గా తేల్చడం జరిగిందన్నారు.గత బిఆర్ఎస్ వారు ఒక రోజులో కుల గణన చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించిన ఆది శ్రీనివాస్, కుల గణన పైబీజేపీ బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ఆరోపణలు తిప్పి కొట్టాలన్నారు. పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు హామీ ఇచ్చిన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని,తద్వారా విద్య, వైద్యం,ఉద్యోగ రాజకీయంగా ఎన్నో అవకాశాలు బీసీలకు ఏర్పడతాయని వెల్లడించారు.2025లో జరిగే దేశ జనాభా లెక్కింపులతో పాటు కుల గణన చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో బీజేపీ ప్రభుత్వానికి పంపిస్తే వారు మనకు ఏమి ఇవ్వడం లేదని దుయ్యబట్టారు.30 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ బిల్లుతోపాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కూడా అసెంబ్లీలో బిల్లు ఆమోదం పరుచుకోవడం ఆనందంగా ఉందని, రాష్ట్రంలోని రెండు చారిత్రాత్మక బిల్లులు ఆమోదం పొందడంలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తహీర్ బిన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ రుద్రా సంతోష్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆవేశ్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్ గడ్డం నరసయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత మహిళా కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల రాళ్ల వర్షంతో రైతులకు తీరని నష్టం

- అకాల వడగండ్ల రాళ్ళ వర్షాలతో రైతులపై దెబ్బ - భారీగా నష్టపోయిన రైతులు
- పలు ప్రాంతాల్లో వరి పంటలకు నష్టం
- రైతులను ఆదుకోవాలంటున్న జిల్లా బిజెపి అధ్యక్షులు రేడ్డబోయిన గోపి

**సూర్యముస్తాబాద్**

ముస్తాబాద్ మండలంలోని బద్నకల్,వెంకట్రావు పల్లె లో అకాల వడగండ్ల రాళ్ళ వర్షాల కురిసి రైతులను నట్టేట ముంచాయి.వడగండ్ల రాళ్ల వాన సుమారు 500 ఎకరాల పంటలను నేలపాలు చేసి రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కోతకచ్చిన వరి చేనులు నెలకొరిగి వడ్లన్నీ రాలిపోయాయి నీటి పాలు కావడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.అకాల వడగండ్ల రాళ్ళ వానతో పంటలు దెబ్బతినడంతో ముస్తాబాద్ మండలంలో స్వయంగా పరిశీలన చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రేడ్డబోయిన గోపి. స్థానిక





రైతులతో కలిసి వరి పొలాల్లోకి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు యాసంగి పంటలకి నీళ్లు సరిపడక పైపులైన్ల ద్వారా నీళ్లు కొనుక్కొని ట్యాంకర్ల ద్వారా పారించడం జరిగిందన్నారు. రైతులు పంట కోసం ఎకరానికి సుమారు 25 వేల నుంచి 30 వేల లాగోడులతో పెట్టుబడి పెట్టి పంట కోసం ఎదురుచూస్తుండగా పొట్ట దశలో ఉన్న వరి పంటపై వడగండ్ల రాళ్లతో కూడిన వర్షాలు కురవడం వల్ల పంట చేతికి రాకుండా పోయిందన్నారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం రైతుకు నష్టం వాటిల్లగా అంచనాలు వేయడం జరిగింది కానీ రైతుల సమస్యలని పరిష్కరించలేదన్నారు.12వ ప్యాకేజీ పూర్తి చేసినట్లయితే ముస్తాబాద్ మండల రైతంగానికి కొంత నీటి సమస్య తీరుతుంది అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పసుల్ బీమా పథకంని గత ప్రభుత్వం గానీ ఇప్పుడున్న ప్రభుత్వంగానే కొనసాగించలేకపోతుందన్నారు.నష్టపోయిన రైతులకి నష్టపరిహారం వచ్చేంతవరకు రైతుల వెంట బిజెపి ప్రభుత్వం ఉంటుందన్నారు.జిల్లా అధ్యక్షులు రేడ్డబోయిన గోపి, మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్, జిల్లా కన్వీనర్ మల్లారం సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్, సౌల క్రాంతి, మండల కన్వీనర్ చిట్టినేని శ్రీనివాసరావు, మహిళ మోర్చ అధ్యక్షురాలు మహేశ్వర్ అక్క, కార్తీక్ రెడ్డి, కౌల కృష్ణ, వెంకటేష్, తదితరులు ఈ సందర్శనలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌కు వినతిపత్రం..

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో దాదాపుగా 55,000 జనాభా గల కురుమ కులస్తులు ఉన్నారు.సంఘం భవనం, హాస్టల్ భవనం కోసం జిల్లా కేంద్రంలో ఐదు ఎకరాల భూమి కేటాయించలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనుకు, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య, ముస్తాబాద్ మండల కురుమ సంఘం నాయకులు శీల ప్రశాంత్,వివిధ మండల గ్రామాల కులస్తులు పాల్గొన్నారు.

## గంగాధర నూతన ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం పోలీస్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ వంశీ కృష్ణను మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,మ్యాక వినోద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని గీతా విద్యాలయం 2007-2008 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, సందడి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రానికి చెందిన సునకాని మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి, 50,000 రూపాయల ఆర్థిక సహాయం చేసి, భవిష్యత్తులో కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్య క్షులు వన్నెల రమణారెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు కుస రవీందర్, మార్కె ట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్, వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, భీమిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, సాంబ లక్ష్మి రాజము,జంగం అంజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ఎల్లారెడ్డిపెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది యువత గంజాయి డ్రగ్స్, మాదకద్రవ్యాలను నిర్మించాలని భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ నిర్వహించడం జరిగింది ఇట్టి టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ హాజరై యువత ఉద్దేశించి మాట్లాడి గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, ప్రశాంత్‌లు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్,గురు సుఖ దేవ్‌లు ఈ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికోయలను ముద్దాడిన వీరులని అన్నారు. ఈ దేశ యువత, విద్యార్థులు వారి ఆశయాల కోసం పనిచేయాలని అన్నారు. మూడు రోజులపాటు మండల వ్యాప్తంగా జరిగినటువంటి టోర్నమెంట్‌కు మంచి ఆదరణ లభించిందని ఫైనల్‌లో అడవి పదిర జట్టు విజేతగా నిలిచిందని రన్నరఫ్ బంజర బాయ్స్ జట్లు నిలిచాయని అన్నారు. అనంతరం 100 బైకులతో భగత్ సింగ్ ర్యాలీ నిర్వహించడం సిఐ శ్రీనివాస్ గౌడ్ ర్యాలీ నీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్,సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, నాయకులు దినకర్, వర్షిత్, కిరణ్, వినేయ్, సాయి, రాహుల్ క్రీడాకారులు యువత తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన చరిత్రాత్మకం

## - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కృషి వల్లే వర్గీకరణ సాధ్యం
## - ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ కృషి పోరాట పటిమకు నిదర్శనం
## - కృతజ్ఞతాభి నందన సభలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ పెంపు, ఎస్సీ వర్గకరణ బిల్లులను చట్ట సభల్లో ఆమోదించిన సంధర్బంగా మండలంలోని రాజారాంపల్లి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ నాయకులకు, రాష్ట్ర మంత్రులకు, ఏర్పాటు చేసిన నియోజక వర్గ స్థాయిలో కృతజ్ఞతాభినందన సభలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ముందుగా పత్తిపాక కూడలి వద్ద ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్‌కి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి ఎస్ ఆర్ కళ్యాణ మండపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42% రిజర్వేషన్ పెంపు,ఎస్సీ వర్గకరణను చట్ట సభల్లో ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,గత 30 సంవత్సరాలుగా





ఎస్సి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసి పోరాటం చేయడం జరిగిందని, ఆ వర్గీకరణను సాధ్యం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని,అదే విధంగా బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యం అని, 30 సంవత్సరాల దళిత సోదరుల కల ఎస్సి వర్గీకరణను చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సోదరులకు అండగా ఉంటుందని దీమా కల్పించారని, తాను ఓడిన గెలిచిన ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నానని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కృషి వల్లనే ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అయ్యానని, ఈ రోజు అసెంబ్లీలో మాట్లడగలుగుతున్నా నని అసెంబ్లీలో చెప్పినప్పుడు సిఎం రేవంత్ రెడ్డి,నన్ను అభినందించడం జరిగిందని,దళితులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు కాబట్టే మాదిగ ఉప కులాల వర్గీకరణపై అసెంబ్లీలో 30 నుండి 35 నిమిషాలు మాట్లాడగలిగానని,చేవెళ్లలో ఏర్పాటు చేసిన ఎస్సి,ఎస్టీ డిక్లరేషన్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఎస్సి వర్గీకరణకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించడం జరిగిందని,అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం వర్డీకరణ అంశంపైన అందరి అభిప్రాయాలను తీసుకొని నిర్ణయానికి రావడం జరిగిందని,నేనే రాజు,నేనే మంత్రి,అన్ని మేమే అని 10 సంవత్సరాలు రాజ్యం ఏలిన గత బి.ఆర్.ఎస్ పాలకులు ఎందుకు ఎస్సి వర్గీకరణను చెయ్యలేదో సమాధానం చెప్పాలని,ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి నేను ఎల్లవేళలా కట్టుబడి ఉన్నానని, పలు గ్రాంట్ల ద్వారా గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నామని,ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న చెగ్యాం ముంపు బాధితులకు 18 కోట్ల రూపాయల పరిహారాన్ని అందించడం,తిరిగి పునఃప్రారంభం సాధ్యం కాదన్న ధర్మపురిలోని నైట్ కాలేజ్‌ను తిరిగి పునఃప్రారంభం చేసుకోవడం, కమ్యూనిటీ వసతి గృహం ఏర్పాటు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని,ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సంధర్బంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో, మార్కెట్ చైర్మన్, గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, మద్దుల గోపాలరెడ్డి, పిసిసి కార్యవర్గ సభ్యులు శైలేందర్ రెడ్డి,గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, సోమిశెట్టి రమేష్, యాదవ సంఘ నాయకులు ఎలుక రాజు,ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్న కుమారస్వామి పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధి...

## - కలెక్టర్ బి. సత్య ప్రసాద్ - పట్టణంలో పర్యటన

**సూర్య మెట్‌పల్లి**

ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని. అందుకోసం పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. ఆదివారం మెట్‌పల్లి మున్సిపాలిటీ లో ఇంటి పన్నులు వసూలు, ఎల్ఆర్ఎస్ నుకలెక్టర్ పరిశీలించారు. పట్టణంలో అత్యధికంగా పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్స్ సందర్శించి, రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ నెల 31 వరకు ఉన్న గడువులో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నాం. గడువులోగా అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలని, లేదంటే వారిపై కఠిన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుడికి, ఇంటి పన్ను బకాయిదారునికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు.పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. వంద శాతం పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ మోహన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఆర్వో మీర్జా అజ్మతుల్లా బేగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రానికి చెందిన సట్టా లత ఇల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోవడంతో మల్యాల పట్టణ చెందిన ప్రముఖ ఎన్నారై భూక్య రాజేందర్ రూ.10 వేల రూపాయలు పంపించగా ఆదివారం రాజేందర్ సతీమణి భూక్య స్వర్ణలత బాధితురాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగ వనిత, రాచమల్ల నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన కమిషనర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



నూతనంగా వచ్చిన జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిశారు. జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్పందన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# రామలింగేశ్వర స్వామినీ దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య మేడిపల్లి**



మండలంలోని మాచాపుర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి జాతర మహోత్సవంలో ఆదివారం రోజు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని శ్రీ రామలింగేశ్వర స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మేడిపల్లి బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి సింగిరెడ్డి నరేష్ రెడ్డిలు,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరీ నాగరాజు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం

**సూర్య రాయికల్**



రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారని పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని రాయికల్ మండల రైతు ఐక్యవేదిక నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు.అక్రమ అరెస్టులతో అన్నదాతలను ఆపలేరని మార్చ్ 24 రోజున చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పేర్కొన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రుణమాఫీ,పసుపు కు మద్దతు ధర, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు.శనివారం రాత్రి 12 గంటలకు నిద్ర ఉన్న వారి ఇళ్లలోకి వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో సమాజంలోని ప్రతి వ్యక్తికి నిరసన తెలిపే హక్కును కల్పిస్తే,ఆ స్వేచ్ఛా హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు.

# మల్లన్న స్వామి జాతరలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

**సూర్య-కథలాపూర్**



మండలంలోని ఊటుపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన మల్లన్న స్వామి జాతరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీర్వాదంతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కొరుకున్నానని తెలిపారు. మల్లన్న ఆలయం వద్ద నంది విగ్రహంను గ్రామస్తుల కోరిక మేరకు ఎర్పాటు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించి గ్రామస్తులు, మల్లన్న స్వామి భక్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ జాతరలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పులి హరి ప్రసాద్, కాశవత్తుల వంశీ, అంబటి రాధ కృష్ణ, వెలిచాల సత్య నారాయణ, వెగ్యారపు శ్రీహరి, బైర మల్లేశం, బైర దేవ్ యాదవ్, జవ్వాజి రవి,కారపు గంగాధర్, పాల నవీన్, గడ్డం చిన్న రెడ్డి,ముదాం శేఖర్, కట్ట శంకర్, లోక నర్సా రెడ్డి, వాకిటి రాజ రెడ్డి, న్యావ నంది శేఖర్, గడ్డం స్వామి రెడ్డి, బజాజ్ మహేష్, లాకవత్ రమేశ్, సిరికొండ రాములు తదితరులు ఉన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు కేడీసీసీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు సహకారంతో ఆదివారం 5 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ముప్పాళ రాంచందర్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ హరీష్, చిర్ననేని శ్రీనివాస్, రవి, రమేష్, రమేష్,నరేష్,మూతినేని మల్లేష్, రమేష్,చల్ల లక్ష్మణ్, రాజన్న, సుంచుకలా రాజన్న, ప్రభాకర్, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# మంథనిలో ఆవిష్కృతమైన మహా అద్భుతం

**- 5 వేల మంది భక్తులతో భగవద్గీత విజయోత్సవ సభ**

**- ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**

భగవద్గీత విజయోత్సవ శోభాయాత్ర ఆదివారం ఉదయం 8:30 గంటలకు మంథనిలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మంథని పుర వీధుల గుండా శోభాయాత్ర హరే రామ హరే కృష్ణ నామ స్మరణతో మారుమోగింది. తెలంగాణ రాష్ట్రంలోని 70 ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి శోభాయాత్రలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ ప్రచార సమితి, శ్రీ సీతారామ సేవాసదన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంథనిలోని శివకిరణ్ గార్డెన్స్‌లో భారీ ఎత్తున సామూహిక పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ ఉత్సవ నిర్వహక కమిటీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్, తెలంగాణ సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథెన శ్రీనివాస్ సనాతన, ధర్మ ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి మేడగోని రాజమౌళి గౌడ్ కలిసి వొడ్నాల శ్రీనివాస్





బృందం భగవద్గీత విజయోత్సవ సభ నిర్వహణ ఆధ్యాంతం ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలకు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రపంచంలో ఇప్పటి వరకు ఎక్కడ జరగని విధంగా వేదగడ్డగా నిలిచిన మంథనిలో 665 రోజులపాటు నిరంతరాయంగా 665 ఇండ్లలో గీతా పారాయణాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. గీతా పారాయణంలో పాల్గొన్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. గీతా పారాయణంలో పాల్గొన్న వారికి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన స్వాములకు, మాతలకు శాలువాలతో సత్కరించారు. విలువలతో కూడిన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సనాతన సమాజంలో భగవద్గీతను పూజిద్దామని అన్నారు. ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కల్పించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రాంతం లోని నలుమూలల నుంచి వచ్చిన భక్తజనులకు సోదర సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. మంథని నేలలో, ఇక్కడి గాలిలో ఆధ్యాత్మికత ఉందని అన్నారు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు కార్యక్రమాన్ని ఆసాంతం తిలకించి తమ రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. ప్రవచకులుగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా సిఎల్ విజయరాజంతో పాటు పలువురు వక్తలు హాజరయ్యారు. భక్తులనుదేశించి ఎనిమిది మంది స్వామీజీలు భగవద్గీత గొప్పతనం గురించి వివరించారు శివ కిరణ్ గార్డెన్స్ లో భారీ సామూహిక గీత పారాయణ కార్యక్రమంలో భక్తులు పరవశించిపోయారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఏ లోటు లేకుండా మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాము ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, మేడగోని రాజమౌళి గౌడ్, పుప్పాల విక్రమ సింహారావు. కొండవేన అశోక్ కుమార్, బండారి సురేష్, ప్రాయాకర్ రావు కృష్ణమూర్తి, మాడిశెట్టి సత్యనారాయణ, మంథని శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

### గోదావరి నది తీరాన

# సమ్మక్క గద్దెల వద్ద రూ.3 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- లబ్ధిదారులకు రూ. కోటి 71 లక్షల విలువ గల చెక్కుల అందజేత**

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని**

పట్టణ శివారులోని గోదావరి నది సమీపంలో గల సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద రూ.3 కోట్లతో చేపట్టబోయే ఈకో పార్క్, రోడ్లు, షెడ్స్, టాయిలెట్స్, సైడ్ వాల్స్, స్నాన ఘట్టాలు, పుష్కర ఘాట్ తదితర మౌలిక వసతులకు సంబంధించిన అభివృద్ధి పనులకు ఆదివారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ.98 లక్షలతో జిడికె ఓపెన్ కాస్ట్-5 ప్రాజెక్ట్ పక్కన ఉన్న కబురస్తాన్‌లో పలు మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను కూడా ఎమ్మెల్యే సింగరేణి రామగుండం ఏరియా-1 జిఎం డీ.లలిత్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి కాలరీస్ ద్వారా ఇటీవల సుమారు రూ.15 కోట్లతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గోదావరిఖని పట్టణంలో రోడ్ల విస్తరణ పనులు, పలు రకాల అభివృద్ధి పనులను కూడా త్వరలో పూర్తి చేసే విధంగా ప్రణాళికలుచేపట్టడం జరుగుతుందని



వివరించారు. ఎన్నడూ లేనివిధంగా రామగుండం పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి ద్వారా అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన సమ్మక్క-సారలమ్మ జాతర వచ్చే ఏడాది జరగనున్న సందర్భంగా ఇక్కడి గోదావరి నది తీరంలో ఉన్నటువంటి సమ్మక్క సారలమ్మ గుడిని ఒక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సింగరేణి ద్వారా పలు పనులకు శంకుస్థాపన చేసినట్లు ఆయన వివరించారు. కనీవిని ఎరుగని రీతిలో రామగుండం ప్రాంతాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నట్లు చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది జరగబోయే వన దేవతల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేపడుతున్నట్లు రాజ్ ఠాకూర్ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, పొలసాని శ్రీనివాస్, సింగరేణి అధికారులు గోపాల్ సింగ్, డి.కిరణ్ బాబు, జితేందర్ సింగ్, వర ప్రసాద్, వసంత కుమార్, కుమార స్వామి, రాజు, దుర్గాప్రసాద్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా గోదావరిఖని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండలాలకు సంబంధించి 148 మంది కి కళ్యాణ లక్ష్మీ, 23 మంది కి షాదీ ముబారక్ కు సంబంధించి రూ.1 కోటి 71 లక్షల 19 వేల 836 విలువైన చెక్కులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అందజేశారు.



## తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో టీపీసీసీ ఎస్సీసెల్ కన్వీనర్ పెర్క సంతోష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకే



కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా ఉపాధ్యక్షులు మేకల సతీష్, బీసీ సంఘం మండల అధ్యక్షులు కలవేనరవి,కలవేన ఓదెలు, జోగు రాజయ్య, సదిలు పాల్గొన్నారు.

## కమాన్ పూర్‌లో ఆటో బోల్తా

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని కేఎన్ ఫంక్షన్ హాల్ సమీపంలో రహదారి ప్రక్కన గల కెనాల్‌లో ఆదివారం ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జూలపల్లి నుండి కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లెలో గల రేణుక



ఎల్లమ్మ గుడికి ఆటోలో డ్రైవర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు వెళుతున్నారు. కే.ఎన్ ఫంక్షన్ హాల్ వద్ద రహదారిపై ఆకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో సడెన్ బ్రేక్ వేయడంతో ఆటో అదుపు తప్పి రహదారి ప్రక్కన ఉన్న కాలువలో పడిపోయింది. ఇందులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డట్లు తెలిసింది. ఈ ఆటో జూలపల్లికి చెందిన వారిదిగా తెలిసింది.

## వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.మండలంలోని చీకురాయి, బొజన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో



పర్యటించి ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారులతో మరియు స్థానిక నాయకులతో, రైతులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ అకాల వర్షం ద్వారా పెద్దపల్లి మండలంలో వరి, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతుల పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుో పాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రామ కృష్ణా రావుతో పాటు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు రైతులు ఎప్పుడు నష్టపోయిన పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం తాము రైతుల పక్షాన నిలబడి వారిని నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే రైతులందరూ చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రతి రైతు గుంట భూమి కూడా ఎండిపోకుండా నీరు అందించేందుకు తాను కృషి చేస్తానని ఎట్టి పరిస్థితిలో రైతులు తూములు కాలువ గట్లను ధ్వంసం చేసి నీరును వృధా చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని తప్పకుండా ప్రతి రైతుకు నీరును అందించేందుకు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఏవో అలివేణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు సన్మానం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

ఆదివారం రోజున సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్‌ను సన్మానించడం జరిగినది అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



సొప్పదండి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు రాష్ట్ర శాసనసభలో వర్గీకరణ ఆర్డినెన్సును తీసుకురావడంలో కీలక భూమిక పాత్ర పోషించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేసినారు. దశబ్దాల న్యాయమైన ఆకాంక్ష SC వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పార్టీని సింగరేణిలో ఉన్న మాదిగ ఉపకులాల ఎన్నటికీ మర్చిపోరని తెలియ చేయడం జరిగినది. సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషను దుర్గా ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి మాదిగ అధికారులు బొంకురి మోహన్, గడ్డం శ్రావణ్ కుమార్, రామగిరి రమేష్, గుండేటి లక్ష్మీరాజం, దండే రాములు, వాడ్కపురం చంద్రమొగిళి, కిష్టయ్య, బొచ్చు శంకర్, అసోసియేషన్ ఉద్యోగ సభ్యులు పెద్ద ఎత్తున శాసన సభ్యుని ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలి

**- ఆటలతో కొత్త స్నేహితులను సంపాదించుకోవచ్చు - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్**

**సూర్య ధర్మపురి**

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్ అన్నారు. దోనూర్ ప్రీమియం లీగ్ (డీపీఎల్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ క్రికెట్ అనేది శరీరం లోని ప్రతి అవయవాన్ని ఉత్తేజపరిచే మంచి ఆటగా పేర్కొన్నారు. బృంద నైపుణ్యాలు పెంపొందించడం, క్రీడాకారుల మధ్య సహకారం, కమ్యూనికేషన్ గెలుపు ఓటములను ఎలా ఎదుర్కోవాలో లాంటివి నేర్చుకోవచ్చని సూచించారు . సామాజిక నైపుణ్యాలు. సామాజిక పరస్పర చర్య, కొత్త వ్యక్తులను కలవడానికి కొత్త



స్నేహితులను సంపాదించడానికి ఇది ఒక గొప్ప మార్గమని తెలియజేశారు. ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి ముఖ్యమైన క్రీడల్లో క్రికెట్ ఒకటని, క్రికెట్ ఆడటం వల్ల క్రీడాకారుల మధ్య ఓర్పు, సమన్వయం చేకూరుతుందని,శారీరక దృఢత్వం పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, తాజా మాజీ సర్పంచ్ కొండపల్లి సువర్ణ ప్రకాష్ రావు, మాజీ ఉపసర్పంచ్ జంగిలి మధుకర్, మాజీ ఎంపీటీసీ చిరుత మల్లేశం, ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ దాసరి పురుషోత్తం, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోట లక్ష్మణ్, రామడుగు జగన్, కండ్లే రవి, లెక్కల శ్రీకాంత్, జాలిగామ రాజేశం, ముత్యం సంతోష్, పోడేటి తిరుపతి, చిరుత ప్రభాకర్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కొత్తపల్లి రవి కుమార్, గోల్లెన పరమేష్, దాసండ్ల శ్రావణ్, మారంపల్లి శ్రీకాంత్, చిరుత రాజేష్, గొట్టం అనుదీప్, దాసరి మహేష్, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వృద్ధుల,సంరక్షణ,సంక్షేమం,హక్కుల పరిరక్షణ కోసం వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిరాదరణకు గురవుతున్న వృద్ధుల హక్కుల పరిరక్షణ, పునరావాసం,భద్రతకు ,సమాజ హితానికి వారి నైపుణ్యాలను ఉపయోగించు కోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ ఏర్పాటు చేస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. 2019 లో కేంద్రప్రభుత్వం వృద్ధుల సంరక్షణ చట్టం లో చేసిన సవరణలను పార్లమెంట్ లో



ఆమోదించడానికి రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులు రాజకీయాల కతీతంగా కృషి చేయాలని కోరారు. వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ శుక్రవారం ప్రకటించిన విషయాన్ని వివరిస్తూ తమ అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి వెలముల ప్రభాకర్ రావు, మల్యాల అధ్యక్షుడు ముదాం దేవరెడ్డి, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి సౌదరి దుబ్బేశం,సారంగాపూర్ అధ్యక్షుడు కాలగిరి గంగ రెడ్డి,దేవేందర్ రావు, పుప్పాల నర్సింగ రావు,నారాయణ, నక్క ఇంద్రయ్య, డిండిగాల విఠల్, సత్యనారాయణ, వేముల దేవరాజం,కస్తూరి సుదాకర్, కరుణ, విజయలక్ష్మి,శ్రీ మంజరి, జలజ, రాధ, జిల్లా, డివిజన్,మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిక్కీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుద్ద భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కార్యనిర్వాహక సభ్యులు డిక్కీ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో, ప్రతి ఆదివారం, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసే కార్యక్రమం లో భాగంగా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు డబ్బా లక్ష్మారెడ్డి పూల మాల వేసి అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలి, అంబేద్కర్ ని ప్రపంచ జ్ఞానిగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిన అలాంటి మహాను భావునికి మన భారతదేశ మొత్తం రుణపడి ఉండి ,వారిని గౌరవించుకోవడం మన సాంప్రదాయం అని అన్నారు. సీనియర్ న్యాయవాది తాండ్ర



సురేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వలన నేను బహుజన బిడ్డగా ఉన్నతమైన స్థానంలో ఉన్నాను ,అంబేద్కర్ కొందరి వాడి కాదు అందరి వాడు భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ప్రపంచ జ్ఞాని అని మాట్లాడారు. సీనియర న్యాయవాది బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బండ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతున్నారు, దీనిలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రతి జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేస్తూ బీసీలు ,ఓసీలు ,మైనార్టీలు ,ప్రజలందరూ వారికి ఘన నివాళులు అర్పిస్తూ ,వారు అందరివాడు అందరి కొరకు అన్ని ఇచ్చిన మహానుభావుడు వారికి మనము చేసుకున్న రుణం తీర్చుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు బండ శంకర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నకుమల్ల లక్ష్మీనారాయణ, మద్దెల నారాయణ, బొంకంటి రవి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంగలా పూరం , రాజేష్ ప్రవీణ్ ,కంచి సురేష్ భూసారపు శ్రీనివాస్ అడ్వకేట్,పల్లె రవి, ముద్దమల్ల గంగాధర్, కాయితి శ్రీనివాస్, జయరాజ్, తక్కల్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాణి నగర్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షునిగా బొల్లం పాపన్న

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణి నగర్ ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా బోల్లం పాపన్న తన సమీప ప్రత్యర్థి గుండ నరేష్ పై 10 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఎన్నికల నియామక పత్రాన్ని ఎన్నికల అధికారి, ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ అందజేసినారు. ఎన్నికలను విజయవంతం చేసిన కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్, రాజేశుని జీవన్, కోట శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తాం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**



అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందిస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గత రెండు రోజుల క్రితం రాళ్లతో కూడిన వర్షం కురవడంతో మండలంలోని రాయపట్నంలో సుమారు 14 వందల ఎకరాలకు పైగా వరి పంట నష్టం జరిగిన విషయం తెలుసుకున్న లక్ష్మణ్ కుమార్ రైతులతో కలిసి పంట పొలాలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో మాట్లాడి ఇట్టి పంట నష్ట అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించి రైతులను ఆదుకుంటామని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

## జగిత్యాలలో భగత్ సింగ్, సుక్ దేవ్, రాజ్ గురు వర్ధంతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాలలో షాహిద్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ భారత యువత గుండెల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి, బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన విప్లవ వీరుడు, అతి చిన్న వయసులో ప్రాణాల సైతం త్రుణప్రాయంగా దేశం కోసం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగవత్ సింగ్ అని కొనియాడారు. యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పొచామల్లు , వేముల దేవరజం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ,మ్యాన సుధాకర్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, కస్తూరి లక్ష్మ రెడ్డి, మడిషెట్టి మల్లేశం, బసెట్టి ధుబ్బరజం, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం, గధసు భూమయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## క్యాంటర్ ను డీ కొట్టిన లారీ

**సూర్య మేడిపల్లి**



మండల కేంద్రంలోనీ జాతీయ రహదారి పై లారీ డ్రైవర్ నిద్రమత్తుతో అజాగ్రత్త తో లారీని నడుపుతూ వాసుదేవ రైస్ మిల్ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న క్యాంటెర్ వాహనాన్ని డీ కొట్టినట్లు తెలిసింది. వివరాలలోకి వెళితే ఆదివారం రోజు తెల్లవారు జామున కోరుట్ల నుండి జగిత్యాల జిల్లా కేంద్రానికి కర్బూజ లోడ్ తో వెళుతున్న క్యాంటేర్ వాహనాన్ని వరంగల్ నుండి మిర్చి లోడ్ తో వస్తున్న లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఎదురుగా వస్తున్న క్యాంటేర్ వాహనాన్ని డీ కొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలు కాగా విషయం తెలుసుకొన్న మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలు ఐనవారిని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బోల్తా పడిన లారీ నీ క్రేన్ సహాయంతో రోడ్డు పై నుండి తొలగించి రోడ్డు పై వెళ్ళే ప్రయాణికులకు,వాహనాలకు ఇబ్బంది కలుగకుండా కృషి చేశారు. తగిన సమయంలో చర్యలు తీసుకొని రోడ్డు పై నడిచే వాహనాలకు యిబ్బంది కలుగకుండా కృషిచేసిన ఎస్సై శ్యామ్ రాజ్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## స్వాతంత్ర్య సమర యోధులకు ఘన నివాళులు

**సూర్య - కథలాపూర్**



స్వాతంత్ర్య సమర యోధులు భగత్ సింగ్, రాజ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి ని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని సిరికొండ గ్రామంలో ఆదివారం స్వాతంత్ర్య సమర యోధుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. ఆంగ్లేయుల దాస్య శృంఖలాల భారతదేశ విముక్తి కోసం చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన సమరయోధులని, ఈ దేశం ఎప్పటికి వారిని మరవ బోదని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ దేశం కోసం చేసిన త్యాగం ను కొనియాడారు. ఈ ముగ్గురు మహనీయులు మనదేశానికి చెందిన వారు కావడం ప్రతి భారతీయునికి గర్వకారణమని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని యువత వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు గాంధారి శ్రీనివాస్, మల్యాల మారుతి, కాసోజి ప్రశాంత్,కాసోజి ప్రతాప్, అల్గోటు ప్రమోద్, శ్రీకర్, శ్రీశాంత్, రాహుల్, వెంకటేష్, భరత్ రామ్, రోనీత్ లు ఉన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి.

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో కెమిస్ట్ డ్రగిస్ట్ రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ను కలిశారు. ఆదివారం ఎమ్మెల్యే ను కలిసిన టౌన్ డ్రగిస్ట్ రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగిత్యాల జిల్లా కేంద్రంలో కెమిస్ట్ డ్రగిస్ట్ రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వేణు మాధవరావు, కోశాధికారి రాజేందర్ ,మహేందర్, వావిలాల శేఖర్, ప్రభాకర్, హనుమాన్లు, మహిపాల్, తదితరులు ఉన్నారు.

# మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు అసెంబ్లీలో మాట్లాడుతా

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

**సూర్య తిమ్మాపూర్/కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకొల్పిన మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించేందుకు సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో, అవసరమైతే అసెంబ్లీలో మాట్లాడుతానని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు వేసిన ముసుగులను తొలగించి ఆవిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలోగత 14 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా విగ్రహాల ఆవిష్కరణకు అడ్డుపడడం ఆర్టీసీ ఎండి సజ్జనార్ కు తగదని అన్నారు.ఈ విషయాన్ని కచ్చితంగా మంత్రి పొన్నంతోను,శాసన సభలోను మాట్లాడి మాజీ ఎమ్మెల్యే రసమయి



బాలకిషన్‌తో మీకు సమాచారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని మహనీయుల జయంతి వేడుకలలోపు విగ్రహాలను ఆవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జెఏసి నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు తప్పక విజయం సాధిస్తుందని మీ జేఏసీ వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అండగా ఉంటారని అన్నారు. 14రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, వోడితెల సతీష్ బాబు,బాల్క సుమన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, గెల్లి శ్రీనివాస్, కీర్తి లతాగౌడ్, ఉల్లెంగల ఏకానందం, సిద్ధం వేణు,కందుల సంధ్యారాణి,రావుల రమేష్, సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు వంతడుపుల సంపత్, మాతంగి శంకర్, దుంద్ర రాజయ్య, మాతంగి లక్ష్మణ్, వద్దూరి శంకర్, ఎలుక ఆంజనేయులు,కవ్వంపల్లి పద్మ, పాశం అశోక్ రెడ్డి, పొన్నం అనిల్, ఖమ్మం కృష్ణ,కోయడ మురళి కొమ్ము సంపత్,పబ్బ తిరుపతి,సముద్రాల మల్లేశం, ఎల్కపల్లి పరశురాములు, అశోద రాములు, సంగుపట్ల మల్లేశం, పార్నంది సంపత్,వరుకోలు సమ్మయ్య, తాళ్ల పెల్లి నంద కిషోర్,నార్ల అశోక్,నక్క కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

### సంస్కృతికి ప్రతీకగా నిలిచిన

# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు నైతిక విలువలతో పాటు సామాజిక అవగాహన చాలా అవసరం అని వీటితో విజయాన్ని పరిపూర్ణంగా సాధించడమే కాకుండా సమాజంలో వ్యాప్తి చెందుతుందని ప్రముఖ రచయిత, SRR డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కెప్టెన్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో అట్టహాసంగా నిర్వహింపబడిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరైనారు.ప్రారంభానికి





ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండడమే కాకుండా సమాజంలో జరుగుతున్నటువంటి పలు విషయాలను సమగ్రంగా తెలుసుకొని సమాజం పట్ల పూర్తి అవగాహనను కలిగి ఉండాలని చెప్పారు.ముఖ్యంగా నేడు సమాజంలో సాంకేతిక పరంగా అనేక విప్లవాలు చోటు చేసుకుంటున్నాయని ఈ విపవాల పట్ల చాలా జాగ్రత్త వ్యవహరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న విద్యా విధానాలు చాలా మార్గదర్శకమని నరేందర్ రెడ్డిని ప్రశంసించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు పయనియంచాలని సూచిస్తూ అల్ఫోర్స్ విద్యాసంస్థలు గత 30 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేస్తూ సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విషయాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ పట్టు సాధించాలని సూచించారు.వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో, క్రీడా పోటీలలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి పలు నాటికలు, నృత్యాలు, పాటలు చాలా అలరించ చేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**సూర్య-మానకొండూర్**

శ్రీ మేడలా కేతకీ దేవి సమేత మల్లిఖార్జునస్వామి చతుర్థ 4వ వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవం వేడుకలు మానకొండూర్ మండలంలోని ఊటూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు కందిరాజీ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఒగ్గు పూజారులు పెద్దపట్నం వేసి భక్తులకు మల్లన్న కథలు వినిపించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు బోనం వండి స్వామివార్లకు నైవేద్యం సమర్పిం



చారు. పిల్లా పాపలు, పాడి పంటలు చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ఆవరణలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు మల్లిఖార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఆలయానికి దారి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ వేడుకల్లో యాదవ సంఘం అధ్యక్షులు కొంగర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోగు కుమార్, డైరెక్టర్లు గంగాదేవి శ్రీనివాస్, నల్లగాస నరేష్, సింగారపు కుమారస్వామి, మొద్రి వెంకటేష్, కొంగర సంపత్, గాజు చేరాలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,గోపు శ్రీనివాస్ రెడ్డి,బొంగోని సునీల్ గౌడ్,గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళా కానిస్టేబుల్‌ను పరామర్శించిన పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లోని ఓ స్థానిక ప్రయివేట్ ఫంక్షన్ హాలునందు ఆదివారంనాడు కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా బైక్‌తో ర్యాలీగా వచ్చిన ఒక యువకుడి మోటార్ సైకిల్, అక్కడే బందోబస్తు విధుల్లో ఉన్న రూరల్ పోలీసు స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ పద్మజ (27) పాదాలపైకి దూసుకెళ్లిందని, ఆమెకు స్వల్ప గాయానికి గురైనందున చికిత్స నిమిత్తం ఆమెను స్థానిక రెనై ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న మహిళా కానిస్టేబుల్‌ను కరీంనగర్ పోలీసు కమీషనర్ ఆదివారంనాడు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్వల్పగాయమైందని త్వరగానే కోలుకుంటుందని వైద్యులు చెప్పడంతో బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని రకాలుగా తోడుంటామని హామీ ఇచ్చారు.పోలీస్ కమీషనర్ వెంట రూరల్ ఏసీపీ శుభమ్ ప్రకాష్ , ఇన్స్పెక్టర్లు కరీంనగర్ వన్ టౌన్ బిల్లా కోటేశ్వర్, కరీంనగర్ రూరల్ ప్రదీప్ కుమార్‌లు ఫున్నారు.

## అపర భద్రాద్రిలో ఉగాది ఉత్సవాలు

**సూర్య, ఇల్లందకుంట**

ఈనెల 30 ఆదివారమున జరిగే ఉగాది పండగ పర్వదినమును పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ప్రధాన దేవాలయంలో ఉదయం 6 నుండి సాయంత్రం వరకు స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, వాహన పూజలు నిర్వహించబడునని, సాయంత్రం 5 గంటలకు గ్రామ దేవాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమము నిర్వహించ బడునని, ఇట్టి పంచాంగ శ్రవణ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాబోయే రోజులలో జరిగే వివిధ విషయములను తెలుసుకొని స్వామి వార్ల తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఈవో కందుల సుధాకర్ కోరుతున్నారు.అంతేకాకుండా ఈనెల 6న జరిగే శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవమును పురస్కరించుకొని కళ్యాణ దాతలుగా కూర్చుండే భక్తులు రూ.3016 చెల్లించి రసీదు పొందగలరని, కళ్యాణదాతలకు స్వామి వారి శేష వస్త్రములు, ఫోటో, లడ్డు ప్రసాదములు అందజేయబడునని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న 160 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమిషనరేట్ వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో డీసీఎం వాహనంనందు అక్రమంగా తరలిస్తున్న 160 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను ఆదివారం నాడు కరీంనగర్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన గద్దల రవి వర్మ (26) పట్టుబడ్డారు. తదుపరి విచారణ నిమిత్తం వీణవంక పోలీసుస్టేషన్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

## హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఎన్నికలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో జరిగాయి. అధ్యక్షులుగా చెన్నూరు సురేష్, ఎలబాక కృష్ణ కుమార్, కార్యదర్శిగా చిట్టెంపల్లి ఉపేందర్ రావు, దామెర అనురాగ్, రోహిత్‌లు పోటీప డ్డారు. అధ్యక్షులుగా సురేష్, కార్యదర్శిగా అనురాగ్, రోహిత్‌లు ఎన్నికయ్యా రు. కాగా ఉపాధ్యక్ష పదవికి కేసీ క్యాంపులో అర్చకులుగా పని చేస్తున్న కొడుముగుళ్ల నంద కిషోరాచా ర్యులు, కోశాధికారి పదవికి భాగవతుల శ్రీకాంత్ శర్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి ఎర్రం శ్రీనివాస్,వెలగందుల సాగర్,నెల్లి లక్ష్మీపతి,జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఎనిమిదో డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పోచమ్మ దేవాలయం ఆదివారం రోజున భక్తులతో కిటకిటలాడింది. శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు, మహిళలు పోచమ్మకు ఘనంగా బోనాలను సమర్పించి చల్లంగా చూడాలని



వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మ వారి ఆలయాన్ని చేరుకుని ప్రదక్షిణలు చేసి, ఒడి బియ్యంతో పాటు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బాధ్యులు సల్ల రాజయ్య, గడప శేఖర్, ఐతం వెంకన్న, సిరిపురం శ్రీనివాస్, మల్లేశం, బైరి లక్ష్మయ్య, మృత్యుంజయం, చిందంముత్యం, కొమురన్న,సంపత్, వరాల నరసింగం, చిందం అంజి, బొమ్మిడి విజయ్, రాములు, బండి కుమార్, మొగిలి, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, బూట్ల కరుణాకర్, రాజేందర్, విద్య సాగర్, నారాయణ, మల్లయ్య కవ్వలవెంకన్న, కొట్టాల శ్రీనివాస్, ఆలుగోటి మహేష్, వెంకటరమణ, తోట నరేష్, సురేష్, మహేష్, మనోహర్, సాయి, అక్షయ్, రమేష్, ప్రవీణ్, రాజు, శ్రీధర్, తదితరుల పాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దాహం వేస్తుంది.. మంచి నీళ్లు ఇవ్వరా ప్లీజ్..

## - ఎండలో ఎగిరితే నీరసం వస్తుంది.. ఇది పక్షుల ఆవేదన..
## - సోషల్ మీడియాలో పోస్ట్‌ల వైరల్..

**సూర్య మెట్‌పల్లి:-**

వేసవి వచ్చేసింది అప్పుడే 40 డిగ్రీల పైబడి ఎండ.. మనుషులకే తిప్పలు అవుతుంది. మరి పక్షుల మాటేమిటి.. వేసవి కాలం వచ్చేసింది. ఆహారం కోసం గూడు వదిలి ఎండలో ఎగురుతుంటే రెక్కలు అలసి నీరసం వచ్చేస్తుంది. దాహంతో గొంతు ఎండిపోతుంది పోయిన ఏడాది మా పక్షి జాతిలో ఎన్నో రకాల పక్షులు నీటి చుక్క దొరకక దాహంతో చనిపోయాయి అంట. అందుకే మాకు కాసిన్ని మంచినీళ్లు ఇచ్చి మా ప్రాణాలు కాపాడమని ప్రాధేయపడుతున్నాము. శ్రమ అనుకోకుండా మా కోసం కొన్ని మీ పిట్ట గోడ పై కానీ, మీ డాబా పై గాని వీలైన ప్రదేశంలో కొంచెం మంచినీళ్లు ఏర్పాటు చేస్తే తాగి ప్రాణాలు నిలుపుకుంటాం. పొద్దుటే మీకంటే ముందే నిద్రలేచి మీ కిటికీలోంచి మీ చెట్లపై నుంచి మా మా భాషలలో కిచకిచ, కూ కూ అని గుడ్ మార్నింగ్ లు కృతజ్ఞతలు చెబుతాం .. ప్లీజ్ మంచినీళ్లు పెట్టి మమ్మల్ని ఆదుకోరు. వీలైతే కాసిన్ని గింజలు కూడా.

**ఇట్లు మీ నేస్తాలు పావురం, పిచ్చుక, చిలుక, కోయిల, కాకి...**



గమనిక.. ఈ కాగితం, పోస్ట్ చదివి చెత్త డబ్బాలో పడేయకుండా, డిలీట్ చేయకుండా ఇంకొకరికి షేర్ చేయండి అంటూ. నెట్ ఇంట వైరల్ అవుతున్న పక్షుల దాహార్తిని తీర్చాలని ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ స్టేటస్ లో షేర్ అవుతున్న పక్షి ప్రేమికుల చిత్రం.

# ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

- రాష్ట్ర వ్యాప్తంగా రవాణా కార్యాలయాల్లో ట్రాఫిక్ అవగాహన పార్కులు
- నూతన స్క్రాప్ పాలసీ ద్వారా రాయితీలు
- కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ
- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, నూతన స్క్రాప్ పాలసీ, ఎలక్ట్రిక్ వెహికల్ విధానం, ట్రాఫిక్ అవగాహన పార్కుల నిర్మాణం వంటివి ఇందులో భాగమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిమ్మాపూం లోని రవాణా శాఖ కార్యాలయ ప్రాంగ ణంలో జువ్వాడి చొక్కారావు ట్రాఫిక్ అవగాహన పార్కును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభి ంచారు. ఇక్కడ రూ. 8 కోట్లతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రవాణా కార్యాల యాల్లో ట్రాఫిక్ అవగాహన పార్కులను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ పార్కుల వల్ల విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకొని భవిష్యత్తులో ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఏఐ టెక్నాలజీ ద్వారా వాహనాల ఫిట్నెస్ ను నిర్ధారించేందుకు గాను ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొట్టమొదటిగా కరీంనగర్ లోనే ఈ ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ నిర్మాణానికి ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు.నూతన స్క్రాప్ పాలసీ విధానం ద్వారా 15 సంవత్సరాలు దాటిన వాహనాల స్థానంలో కొత్త వాహనాలు కొనుగోలు చేస్తే రాయితీ ఇస్తామని తెలిపారు. కాలుష్య నివారణకు దేశంలోనే మొదటిసారిగా ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీని తీసుకొచ్చామని అన్నారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వానికి రూ. 142 కోట్ల నష్టం వచ్చిందని, అయినప్పటికీ రాష్ట్రంలో కాలుష్య నివారణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రవాణా శాఖలో ఏఎంవిఐ పోస్టులు భర్తీ చేశామని అన్నారు. ప్రజలను ప్రమాదాల నుండి రక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అయినప్పటికీ ప్రజల్లోనూ ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన ఉండాలని, అందరూ నిబంధనలను పాటించాల ని, తద్వారా ప్రమాదాల నివారించవచ్చని అన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఇప్పటికే 15 స్కూళ్లకు చెందిన విద్యార్థులు ట్రాఫిక్ అవగాహన పార్కును సందర్శించారని తెలిపారు. తదుపరి విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఈ పార్కు సందర్శించేలా చూస్తామని అన్నారు. పాత వెహికల్ ఫిట్నెస్ క్షుణ్ణంగా పరీక్షించేందుకు నూతన టెక్నాలజీ తో ప్రవేశపెట్టిన ఆటోమేటెడ్ టెస్టింగ్ మిషన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తిమ్మాపూర్ లో ఏర్పాటు చేయబోయే ఈ టెస్టింగ్ మిషన్ ను ద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం



ఉందని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే 90 శాతం ప్రమాదాలు జరుగు ్నన్నాయని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. పిల్లలు విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ప్రమాదాలను నివారిం చవచ్చని పేర్కొన్నారు. ట్రాఫిక్ పార్కులు అందుకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖ, రాపిడో సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అంతకుముందు ట్రాఫిక్ పార్క్ ను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఇక్కడ ట్రాఫిక్ అవగాహనకు ఏర్పాటు చేసిన పాము నిచ్చెన ఆటను ఆడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, సంయుక్త ట్రాన్స్పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, జిల్లా రవాణా కమిషనర్ పురుషోత్తం, డిటిఓ చక్రవర్తి, ఆఫ్రిన్ సిద్ధిఖి, రోడ్లు భవనాల శాఖ ఎస్ఇ మహేశ్వర్ పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్న కేటీఆర్..



## - సొంత ఖర్చులతో అభిమానికి టీ స్టాల్ ఏర్పాటు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ మాట నిలుపుకున్నారు. తన ఫోటో పెట్టుకున్నాడని అధికారులు టీ స్టాల్ తొలగించడంతో రోడ్డున పడ్డ అభిమానికి సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేయించి ఆదివారం ప్రారంభించారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన బత్తుల శ్రీనివాస్ అనే కేటీఆర్ అభిమాని స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద కేటీఆర్ టీ స్టాల్ పేరుతో టీ స్టాల్ నిర్వహించేవాడు. అయితే గత ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తూ కేటీఆర్ ఫోటో ప్రదర్శించారని శ్రీనివాస్ టీ స్టాల్ ను సీజ్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం అక్కడి నుండి టీ స్టాల్ ను కూడా తొలగించడంతో ఉపాధి కోల్పోయి బత్తుల శ్రీనివాస్ రోడ్డున పడ్డాడు. ఈ సందర్భంగా తనపై కోపంతో తన అభిమాని టీ స్టాల్ తొలగించారని ఆరోపించిన కేటీఆర్, అన్ని విధాల భత్తుల శ్రీనివాస్ కు అండగా ఉంటానని ప్రకటించారు. సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆదివారం సిరిసిల్లలోని గాంధీ చౌక్ వద్ద సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ప్రారంభించి అభిమానికి అండగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణ, మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి తోపాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**- ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. పట్టణంలోని బి వై నగర్ షాదీ ఖానా లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో అన్ని మతాల వారికి సమాన ప్రాధాన్యత ఇచ్చి ఆదరించామన్నారు. ప్రతి ముస్లిం కూడా లబ్ధి పొందేలా ప్రభుత్వ పథకాలు రూపొందించామని వెల్లడించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ లో పాల్గొన్న కేటీఆర్, వారితో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణ తోపాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో రిపేర్ కు నోచుకోదా...!! ??

### - వృధాగా చెత్త వాహనం

హుజురాబాద్ మున్సిపాలిటి కార్యాలయం ఎదురుగానే గత కొన్ని నెలలుగా రెండు టైర్లు పాడైన ఆటో ట్రాలీ ఉంటుంది. ప్రతిరోజు కార్యాలయానికి వచ్చే అధికారులు వస్తున్నప్పటికి.... దీనికి రిపేర్ మాత్రం జరగడం లేదు... సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు అనుకుంటున్నారు.

(సూర్య, హుజురాబాద్)





# పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి.

## - పన్నులు చెల్లించకపోతే ఆస్తులు సీజ్ చేస్తాం
## - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**సూర్య,రాయికల్**



జిల్లాలోని అన్ని మున్సిపల్ లకు చెందిన పట్టణ ప్రజలందరు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.రాయికల్ తో పాటు వివిధ పట్టణం లలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పనుల వసూలు, ఎల్ఆర్ఎస్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అత్యధికంగా పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్ లను సందర్శించి, రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఈనెల 31 వరకు ఉన్న గడువులో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నాం అని,గడువు లోపల అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలని,లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి,ప్రతి ఒక్క ఎల్.ఆర్.ఏస్ దరఖాస్తు దారుడికి, ఇంటి పన్ను బకాయి దారునికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అత్యధిక బకాయిలు ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం,ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం %-% 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు.పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను,ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.100% పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్,బిల్ కలెక్టర్లు,వార్డు అధికారులకు సూచించారు.పట్టణంలో ఇంటిపన్ను చెల్లించని బకాయిదారులతో మాట్లాడి ఇంటి పన్ను చెల్లించమని కోరగా,వారు రూ??45 వేలు పన్ను చెల్లించారు.ఎల్.ఆర్.ఏస్ ఫీజుల చెల్లింపు చేయుటకు ఫీజు చెల్లింపు లెటర్ అందజేశారు.కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ టీ.మనోహర్,మేనేజర్ బి.వెంకటి, మునిసిపల్ సిబ్బంది ఉన్నారు. రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# వడగండ్ల వానతో నష్టపోయిన రైతన్నలకు అండగా ప్రభుత్వం ఉంటుంది

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య జూలపల్లి**

మండలంలో కోనరావుపేట, జూలపల్లి గ్రామాలలో పర్యటించి ఆకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతుల క్షేత్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదివారం అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. శుక్రవారం కురిసిన అకాల వర్షంతో మండలం లోని కోనరావుపేట, జూలపల్లి గ్రామాలల్లో, రైతుల వరి, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతుల పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర



రావు,వ్యవసాయ శాఖ కమిషనర్ రామకృష్ణా రావు,జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రైతులు ఎప్పుడు నష్టపోయిన పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు.చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రతి రైతు గుంట భూమి కూడా ఎండిపోకుండా నీరు అందించేందుకు తాను కృషి చేస్తానని ఎట్టి పరిస్థితిలో రైతులు తూములు కాలువ గేట్లను ధ్వంసం చేసి నీరును వృధా చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, ఏఈవోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి వేణుగోపా లరావు,లోక జలపతి రెడ్డి,కొమ్మ పోచాలు,బండి స్వామి,ఈర్ల స్వామి, సిరికొండ కొమురయ్య, చుక్కయ్య,చీదురు శ్రీనివాస్,కార్యకర్తలు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జగిత్యాల వాసికి రాష్ట్ర మహిళా శక్తి పురస్కారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాలకు చెందిన ప్రముఖ రచయిత , ప్రభుత్వ ఉపాధ్యాయురాలు డాక్టర్ అడు వాల సుజాత సాహిత్య రంగంలో చేస్తున్న కృషికి గాను రాష్ట్ర స్థాయి మహిళా శక్తి పురస్కారం అందుకున్నారు . మహబూబ్ నగర్ జిల్లాలో ఆదివారం రోజున కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా ఆచార్య మసన చెన్నప్పా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు, విశిష్ట అతిథిగా



తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి డాక్టర్ నమోజు బాలా చారి సభధ్యక్షులు ప్రముఖ కవయిత్రి రచయిత్రి అవధాని చుక్కాయపల్లి శ్రీదేవి, సంస్థ అధ్యక్షు లు రావూరి వనజ , ఇంకా ప్రముఖులు రచయిత లు కవయిత్రులు పాల్గొన్నారు. డా అడువాల సుజాత సాహితీ సేవలను సామాజిక సేవకురాలు గా ఆమె ను కొనియాడారు. ఈ పురస్కారం పట్ల జగిత్యాల బల్దియా మాజీ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు మద్దెల సరోజన, అయిత అనిత, చిందం సునీత, కటుకం కవిత, లక్కారాజు శ్రీలక్ష్మి, ఓదెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# కేటిఆర్ సభకు తరలిన సారంగాపూర్ మండల నాయకులు

**సూర్య సారంగాపూర్**



వచ్చే నెలలో వరంగల్ నగరంలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం కరీంనగర్ నగరంలోని నిర్వహించే బి ఆర్ ఎస్ సన్నాహక సమావేశానికి సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాజరవుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. కరీంనగర్ తరలిన వారిలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు, జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబారు గంగాధర్, అనంతుల గంగారెడ్డి, మేకల జలంధర్ ,అరవింద్ ,పసుల రాజ్ కుమార్ ,గుర్రం స్వామి ,వెంకటేష్ ,అరుణ్, శ్రీను ,పల్లపు వెంకటేష్, తిరుపతి ,మధు నాయక్ ,భాస్కర్ సుమన్ తదితరులు ఉన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు

**సూర్య సుల్తానాబాద్**



గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యం లో ప్రతి ఇంటి నుండి కుటుంబ సభ్యులతో మహిళలు బోనాన్ని ఎత్తుకొని డప్పు చప్పు లతో, శివశత్తులపూనకాలతో పురవీధుల్లో తిరుగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవే ద్యాన్ని, బోనం సమర్పించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లు హాజరై, పోచమ్మ బోనాలు ఎత్తుకొని ప్రత్యేక పూజలు నిర్వహించచారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, పొడేటి వెంకటేష్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,అనపురం శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్,పొన్నం శ్రీనివాస్ గౌడ్, బాలసాని కరుణాకర్ గౌడ్ లతో పాటు గౌడ సంఘం నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమంతు రావు వెంటనే టియు పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పదవి నుండి తొలగించాలి

## - యాదవ సంఘం నాయకులకు క్షమాపణ చెప్పాలి

## - అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి వెంకటస్వామి యాదవ్

**సూర్య మల్యాల**



కరీంనగర్ రేకుర్తి లోని ఎమ్మెల్సీ ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా టి యు పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతు రావు మాట్లాడుతూ గొర్రె తింటే గొల్లోనికి లాభం అని అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిలభారత యాదవ్ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ అన్నారు టి యు పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పదవి నుంచి వెంటనే తొలగించాలని అలాగే యాదవ సంఘ నాయకులకు క్షమాపణ డిమాండ్ చేశారు అఖిలభారత్ యాదవమహాసభ ఆధ్వర్యంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్యాల పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంఘ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాగరాజ్ యాదవ్ కొక్కెర మల్లేష్ యాదవ్ చిన్న మల్లయ్య మల్లేష్ చిన్న మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 40 వేల పరిహారం అందించాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఇటీవల ఈదురు గాలులతో కురిసిన వర్షానికి నేలవాలిన మొక్కజొన్న పంటలకు ఎకరాకు రూ 40 వేల ఆర్థిక సహాయం అందించాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండలంలోని అంకంపల్లి గ్రామంలో పర్యటించి నేలకొరిగిన మొక్కజొన్న పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకంపల్లిలో సుమారు 31 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 40 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన బయో సీడ్స్ మొక్కజొన్న పంటలతో రైతులకు తీవ్ర నష్టం వాటిలిందని ప్రభుత్వం గుర్తించి ఆ రైతులను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట కాసర్ల తిరుపతి, కంచన దేవక్క, కంచన కుమార్, తోట కుమార్, మారుపాక ప్రసన్నకుమార్, చిటికెల రవి, కొంద్రవిక్రమ్ పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల స్థూపం ఆవిష్కరణ

**సూర్య మేడిపల్లి**



భారత కమ్యునిస్టు పార్టీ శతవసంతోత్సవాలలో భాగంగా ఆదివారం రోజు మండలంలోని కొండాపూర్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటాల అమరవీరుల స్థూపం ఆవిష్కరించారు. అనంతరం 95వ భగత్ సింగ్ వర్ధంతిని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీ పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ మాట్లాడుత గా నేడు ప్రజలను పట్టి పీడిస్తున్న మనువాద మతోన్వాద కార్పొరేట్ శక్తులకు పారదోలేందుకు వారికి వ్యతిరేఖంగా అన్నివర్గాలను కలుపుకొని పోరాటం చేసే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీ పి ఐ పార్టీ మాజీ కార్యదర్శి యెద్దండి భూమయ్య,భారత్ బచావో నాయకులు పిట్టల నారాయణ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్ ముస్కం జలంధర్,కమ్యునిస్టు పార్టీ నాయకులు మునుగురు హన్మంతు,రాంపెల్లి రవీందర్,ఏడులాపురం గంగారాజం,పల్లి రాములు,మారు రాజారెడ్డి,కొండ రాజయ్య,మునుగూరు గంగా నర్సయ్య,బెకెం గంగరాజమ్,ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# రాయికల్ మండల ఆర్.యం.పి,పి.యం.పి అధ్యక్షులు గా మల్లేశం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలో పద్మశాలి సేవా సంఘ భవణ ఆవరణలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఐలేని రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయికల్ మండల ఆర్.యం.పి %డ% పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మండల అధ్యక్షులు గా చెలిమల మల్లేశం,ప్రధాన కార్యదర్శి గా రొట్టె శ్రీధర్, కోశాధికారి యం.డి.సామీర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాయికల్ మండలం లో ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడికి వైద్య పరంగా ఏ ఆపద వచ్చిన అందుబాటులో వుంటూ సేవా చేస్తాను అని అన్నారు. జోనల్ కమిటీ,జిల్లా కమిటీ,డివిజన్ కమిటీ వారు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారికి,పూల దండలు వేసి, శాలువాలు సత్కరించారు. పాల్గొన్న వారిలో జోనల్ అధికార ప్రతినిధి కుసుమ శంకర్,జోనల్ ఉపాధ్యక్షులు గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడాల రవీందర్,జగిత్యాల జిల్లా కోశాధికారి కంది చంద్రశేఖర్ రావు,గౌరవ అధ్యక్షులు గాజంగి రాజమల్లయ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల నాగరాజు, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు కట్క%శీ% శ్రీనివాస్, మండల ఆర్. యం. పి, పి. యం. పి సభ్యులు పాల్గొన్నారు.

# పద్మశాలీ న్యాయవాదులు సత్తా చాటాలి

**సూర్య- సుల్తానాబాద్**



తెలంగాణ బార్ కౌన్సిల్ తోపాటు వివిధ బార్ అసోసియేషన్ ఎన్నికలలో పద్మశాలి న్యాయవాదులు తమ సత్తా చాటాలని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నకల్వల గ్రామ పరిధిలోని బి.కె. రిసార్ట్ లో గోదావరిఖని సీనియర్ న్యాయవాది మేరుగు మల్లేశం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలీ న్యాయవాదులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలని, పద్మశాలీ న్యాయవాదులు ఐక్యంగా ముందుకు సాగుతూ బార్ కౌన్సిల్ తో పాటు అన్ని బార్ అసోసియేషన్ లలో ప్రాతినిధ్యం వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం దుస్స జనార్ధన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గంజి గణేష్, మాజీ అధ్యక్షులు కొండబత్తుల రమేష్, మెరుగు సుభాష్, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, బూర్ల లక్ష్మీనారాయణ, కట్ల మల్లేశం, పులి అశోక్ కుమార్, సుల్తానాబాద్ ఏజిపి దూడం ఆంజనేయులు, బొట్ల లక్ష్మీనారాయణ, సామల రాజేంద్ర ప్రసాద్, పెగడ శ్యాం సుందర్, బూర్ల వంశీ కృష్ణ, కొండబత్తుల ఆంజనేయులు, రాగిణి, రజని, సువర్ణ, సంకీర్తన లతోపాటు జిల్లా లోని పద్మశాలీ న్యాయవాదుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గానికి మంత్రి శ్రీధర్ బాబుతో మహర్దశ

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని నియోజకవర్గానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో మహర్దశ పట్టుకుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపు, డివిజన్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలపాలన్న దృఢ లక్ష్యంతో, ముందుచూపు ప్రణాళికలతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి చర్యలు చేతల్లో చేసి చూపిస్తున్నారని, మంత్రి శ్రీధర్ బాబు ని అభివృద్ధి విషయంలో విమర్శిస్తే జనం చేతిలో గుణపాఠం తప్పదు అన్నారు. రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా అభివృద్ధి విషయంలో నిధుల విషయంలో విమర్శించడం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అవివేకానికి నిదర్శనమని, పది సంవత్సరాలు అధికారంలో ఉండి రామగిరి ఖిల్లా సంబంధించి అభివృద్ధి విషయంలో ఒక్కరోజు మాట్లాడని, నిధులు ఇవ్వని అప్పటి టిఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రామగిరి ఖిల్లా కు జాతీయ స్థాయిలో గుర్తింపు, పర్యాటక అభివృద్ధికి గతంలోనే ఐదు కోట్లు కేటాయింపు రామగిరి ఖిల్లా అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపించడం జరిగిందన్నారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా తెలంగాణలో తొలిసారిగా రోప్ వే పర్యటనకు అవకాశం అందులో ప్రతిపాదిత రోప్ వే రామగిరి ఖిల్లా కు అవకాశం కల్పించి అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తన వైఖరిని మార్చుకోవాలని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, నాయకులు ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ఎల్లె శశిరేఖ రామ్మూర్తి, మైదం భారతి వరప్రసాద్, వనం రామచంద్ర రావు, కొప్పుల గణపతి, ముస్త్యాల శ్రీనివాస్, తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, దేవుని రజిత శ్రీనివాస్, బండారి సదానందం, ఉడుత శంకర్, మచ్చ కుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు అధైర్య పడోద్దు

## - నష్టపోయిన రైతులను ఆదుకుంటాం - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

**సూర్య ఎలిగేడు..**

అకాల వర్షంతో నష్ట పోయిన రైతులు అధర్యపడొద్దని అందరినీ ఆదుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింటకుంట విజయ రమణారావు తెలిపారు. ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామంలో ఆదివారం పర్యటించి ఆకాల వర్షాలకు నష్టపోయిన పంటలను అధికారులు, స్థానిక నాయకులతో, రైతులతో కలిసి శాసనసభ్యులు విజయరమణా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎలిగేడు మండలంలో దూళికట్టలో మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతుల పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో పాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రామ కృష్ణా రావు, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ ప్రభుత్వం నష్టపోయిన రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రస్తుతం తాము రైతుల పక్షాన నిలబడి వారిని నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే రైతులందరూ చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రతి రైతు గుంట భూమి కూడా ఎండిపోకుండా నీరు అందించేందుకు తాను కృషి చేస్తానని ఎట్టి పరిస్థితిలో రైతులు తూములు కాలువ గట్లను ధ్వంసం చేసి నీరును వృధా చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని తప్పకుండా ప్రతి రైతుకు నీరును అందించేందుకు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేశ్వర రెడ్డి. నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పాచీన కళలకు జీవం పోయాలి

## - మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు దారబోయిన నరసింహం

**సూర్య జూలపల్లి**



గ్రామీణ ప్రాంతాల్లో నానాటికి అంతరించిపోతున్న కళలకు జీవం పోయాలని మండల సర్పంచు ల ఫోరం మాజీ అధ్యక్షుడు దారబో యిన నరసింహం అన్నారు.కుమ్మరి కుంటలో ఈనెల 30 నుంచి 'చిరుతల రామాయణం' నాటక ప్రదర్శన ప్రారంభించనున్న సందర్భంగా గ్రామ ఇలవేల్పు దేవత పోచమ్మ తల్లికి చిరుతల రామాయణం పాత్రధారులు ఆదివారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దారబోయిన నరసింహం ప్రత్యేక పూజలు చేసి కళాకారును అభినందించి తన వంతు సాయంగా రూ.5016నగదు అందజేశారు.గ్రామీణ కళలను ప్రోత్సహిం చడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు. మూడు వారాలు కళాకారులు ఉపవాస దీక్షలు చేపట్టి అత్యంత భక్తి శ్రద్ధలతో శిక్షణ పొంద డం అభినందనీయమని కొనియాడారు. చిరుతల రామాయణం నాటక ప్రదర్శన ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చింతన అలవడుతుందని తెలిపారు.రామాయణం చరిత్ర నాటి నుంచి నేటి వరకు ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కుంట రాజేశ్వర్ రెడ్డి, కామరాజు,శాతల్ల కాంతయ్య,చీకట్ల కుమార్,సాదుల రాజయ్య, పొన్నం రమేశ్, విలాసాగరపు కుమార్, దిడ్డి శంకరయ్య, ఈర్ల స్వామి,శిక్షకులు మానుపాటి శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్న ముఖ్య కార్యకర్తల సభకు ఆదివారం కమాన్ పూర్ మండలం లో నుంచి బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయికుమార్, జాబు సతీష్, నీలం శ్రీనివాస్, బైరి అంజయ్య గౌడ్, తోట వీరయ్య, తోట రాజ్ కుమార్, సుధాకర్, కుందారపు సత్యనారాయణ, చొప్పరి శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడు శంకర్ ఉగాది పురస్కారానికి ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లోని బేగంపేట గ్రామానికి చెందిన కళాకారుడు బుర్ర శంకర్ గౌడ్ బిట్ బిట్ డాన్స్ అకాడమీ వారు అందించే ఉగాది పురస్కారానికి ఎంపిక చేసి ఉత్తమ గాయకుడిగా అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాకారుడు బుర్ర శంకర్ గౌడ్ గత 30 సంవత్స రాల నుండి కళా రంగంలో ఉంటూ తన సేవలను, పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్, అక్షర ఉజ్వల, సారా నిషేధం, ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను అవగాహన కల్పిస్తూ, కళారంగంలో సేవ చేసినందుకుగాను ఉగాది పురస్కారానికి ఎంపిక చేసి ఉత్తమ గాయకుడు అవార్డు అందించినందుకు గాను విడ్మెట్ డ్యాన్స్ అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత పై దృష్టి సారించండి

## -డైరెక్టర్(పిపి అండ్ పా) కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత పై దృష్టి సారించాలని డైరెక్టర్ (పిపి అండ్ పా) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మందమర్రి ఏరియా జీఎం జి.దేవేందర్ తో కలిసి డైరెక్టర్ (పిపి అండ్ పా) కొప్పుల వెంకటేశ్వర్లు ఏరియాలోని కే.కే ఓ.సీ.పీ సందర్శించారు. వారికి జిఎం జి.దేవేందర్ మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి పని ప్రదేశాలు పరిశీలించడం తో పాటు ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్షించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, ఎస్ఓటు జి.ఎం విజయ ప్రసాద్, కేకే.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

# స్టేడియం లో ముస్తాబైన స్విమ్మింగ్ పూల్

## -త్వరలో ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లోని రాణీ రుద్రమ దేవి స్టేడియం లో స్విమ్మింగ్ పూల్ ముస్తాబ యింది. స్విమ్మింగ్ పూల్ చుట్టూ భారీగా చెత్తా, చెదారం తో పాటు పిచ్చి మొక్కలు ఉండేవి. వాటిని తొలగించి శుభ్రం చేయాలని జిఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాలతో సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ స్విమ్మింగ్ పూల్ చుట్టూ పూర్తి స్థాయిలో శుభ్రం చేయించారు. గడ్డి ఇతర మొక్కలను ఫారెస్ట్ ఆఫీసర్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పెంచుతున్నారు. గతంతో పోల్చితే ప్రస్తుతం స్విమ్మింగ్ పూల్ ప్రాంతం పూర్తి స్థాయిలో పచ్చదనం, పరిశుభ్రతతో కానవస్తుంది. వేసవి కాలం ప్రారంభం కావడంతో స్విమ్మింగ్ పూల్ ను శుభ్రం చేసి నీటిని నింపారు. త్వరలో జిఎం నరేంద్ర సుధాకరరావు చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఆర్జీ-3 పర్సనల్ డిజిఎం, అధికార ప్రతినిధి బి.సుదర్శనం తెలిపారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమాన్పూర్ మండల అధ్యక్షులు అంబటి కనకయ్య, బీసీ సంఘం నాయకుడు మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు భూపెల్లి మల్లేష్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మిమల్లు అన్నారు. కమాన్పూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే మరియు బిఆర్ అంబేద్కర్ 18వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ వసంతంలో అడుగుపెడుతున్న తరుణంలో మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించాలనీ, జ్యోతిరావు పూలే గొప్ప విద్యావేత్త, సాంఘిక సంఘసంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ శంకర్, పొన్నం నవీన్, తోట రాజ్ కుమార్, కోలేటి రమేష్, మట్ట శంకర్, గన్నేవరపు రాయమల్లు, జాబ్ సతీష్, ఆర్ఎల్ఈ శంకర్, కొమ్ము సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక ప్రగతి చక్రం

# ఇందిరా మహిళాశక్తి పథకం



**- స్వయం సహాయక గ్రూప్ సభ్యులకు వడ్డీలేని రుణాలు**

**- రాజన్న సిరిసిల్ల జిల్లాలో 105 కోట్ల రుణాలు మంజూరు**

**- బ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు మంజూరు చేసి 100 శాతం లక్ష్యం సాధన**

**- శ్రీనిధి పథకం ద్వారా 59 కోట్ల రుణాలు మంజూరు**

**- యూనిట్ల స్థాపనతో మహిళల జీవితాల్లో వెలుగులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు,స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. మహిళా సంఘాలలోని సభ్యులకు రుణాలు అందిస్తూ ఆర్థిక ప్రగతికి మార్గం సుగమం చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలువురు మహిళలు వివిధ యూనిట్లు స్థాపించి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇందిరా మహిళా శక్తి పథకంపై ప్రత్యేక కథనం

**- రుణాలు అందించి.. చేయూత ఇచ్చి..**

రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించి, దాదాపు లక్ష కోట్ల రుణాలు అందేలా చర్యలు తీసుకుంది. మహిళా సంఘాలతో పట్టణాలలో, జిల్లాలో ప్రజా సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో లాంచనంగా మూడు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, ఇల్లంతకుంట, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ. 3 లక్షల బ్యాంక్ రుణం అందజేసి, ఆయా చోట్ల ఏర్పాటు చేసిన క్యాంటీన్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎంఎల్ఏలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించి, పథకానికి జిల్లాలో శ్రీకారం చుట్టారు.

**- విభిన్నమైన యూనిట్లు స్థాపించి.**

ఇందిరా మహిళాశక్తి కింద జిల్లాలోని ఆయా మండలాల్లో వివిధ యూనిట్లు ఏర్పాటు చేశారు. విభిన్నమైన వ్యాపార యూనిట్లు స్థాపించి దముందుకు సాగుతున్నారు. డెయిరీ యూనిట్, కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్ మిల్, మదర్ యూనిట్ (పెరటి కోళ్ల పెంపకం) కుట్టు మిషన్ కేంద్రం, బేకరీ, గిఫ్ట్ ఆర్టికల్స్, ఈవెంట్ మేనేజ్ మెంట్, మొబైల్ టిఫిన్ సెంటర్, చట్నీస్ అండ్ స్నాక్స్, మిల్లెట్స్ పౌడర్, రిటైల్ ఫిష్ ఔట్లెట్లు ఏర్పాటు చేసి, తమ వ్యాపారాలు చేస్తున్నారు. ఒక్కొకరికి వారి వ్యాపారాన్ని దృష్టిలో పెట్టుకొని రూ. లక్ష నుంచి రూ. పది లక్షల వరకు రుణాలు ఇవ్వగా, దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకుని కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.

**- రుణాల మంజూరులో నూరు శాతం లక్ష్యం పూర్తి**

మహిళలు ఏర్పాటుచేసిన వివిధ యూనిట్లకు 105 కోట్ల రుణాలు మంజూరు చేయడంతో పాటు బ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు మంజూరు చేసి జిల్లాలో 100 శాతం లక్ష్యం పూర్తి చేశారు.శ్రీనిధి పథకం కింద 59 కోట్ల రుణాలు మంజూరు చేసి రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారులు 100 శాతం లక్ష్యం పూర్తి చేశారు. జిల్లాలో 100 కోట్ల 91 లక్షలతో మొత్తం 5,123 యూనిట్లు ఏర్పాటు చేశారు.కోటి 57 లక్షలతో 185 పాడి గేదెల యూనిట్లు యూనిట్లు, 93 లక్షలతో 621 పెరటి కోళ్ల పెంపకం యూనిట్లు, 31 లక్షలతో 9 మదర్ యూనిట్స్ యూనిట్లు, 10 లక్షలతో మొబైల్ ఫిష్ ఔట్ లెట్, 98 లక్షలతో 53 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, 7.50 లక్షలతో మూడు మిల్క్ పార్లర్ లు, 8 లక్షలతో మూడు క్యాంటీన్లు,3 లక్షలతో ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేశారు.

## కోడి పిల్లలు పెంచుతున్నాం.

**- ఆలూరి ప్రేమల, మదర్ యూనిట్ నిర్వాహకురాలు, గోపాల్ రావుపల్లె.**




ఇందిరా మహిళా శక్తి కింద రూ. లక్ష రుణం తీసుకున్న. దానితో మా వ్యవసాయ పొలం వద్ద ఉన్న షెడ్ లో పెరటి కోడి పిల్లలు తీసుకు వచ్చి పెంచుతున్నాము. ఒక్కో పిల్లను 35 రూపాయలకు కొనుగోలు చేసి, 45 రోజులపాటు పెంచి దానిని రూ.100 కు విక్రయిస్తున్నాము. వ్యాక్సిన్లు, దాణా ఇతర ఖర్చులు మినహా మాకు దాదాపు రూ. 30వేలకుపైగా మిగులుతున్నాయి.

## -సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..

**- టేకుమల్ల లక్ష్మి, మొబైల్ క్యాంటీన్ నిర్వాహకురాలు, తంగళ్ళపల్లి.**




నా పేరు టేకుమల్ల లక్ష్మి. మా మహిళా సంఘం పేరు శ్రీ సాయిరాం. నాకు మా సంఘం తరపున రూ. మూడు లక్షల రుణం ఇందిరా మహిళా శక్తి కింద అందింది. దీనితో మొబైల్ క్యాంటీన్ కొనుగోలు చేశాము. రద్దీ ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాటు చేసి మా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాము. నిర్వహణ, ఇతర ఖర్చులు పోను మాకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఆదాయం సమకూరుతుంది. మాకు రుణాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి, సహకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు.

## మా కుటుంబానికి ఆర్థిక భరోసా.

**-పసికంటి రాజమణి, ఆయిల్ మిల్ నిర్వాహకురాలు సంకేపల్లి.**



రాష్ట్ర ప్రభుత్వం నాకు ఇందిరా మహిళా శక్తి కింద రూ. రెండు లక్షల రుణాన్ని పొందాను. సంకేపల్లిలో ఆయిల్ మిల్ ఏర్పాటు చేసుకున్న. నువ్వుల, పల్లి, ఇతర నూనె పదార్థాలు విక్రయిస్తున్న. కరెంటు బిల్, ఇతర ఖర్చులు పోను నెలకు రూ. 10 వేల దాకా ఆదాయం వస్తుంది. ఈ యూనిట్ ఏర్పాటు చేయడంతో నా కుటుంబానికి నా వంతుగా ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నాను. నాకు చేయూత నిచ్చిన వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ధన్యవాదాలు.

## పాల ఉత్పత్తులతో ఆదాయం..

**- వంకాయల సరిత, డెయిరీ యూనిట్ నిర్వాహకురాలు, రుద్రవరం.**



రాష్ట్ర ప్రభుత్వం, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ చొరవ సహకారంతో నాకు రూ. రెండు లక్షల రుణాన్ని పొందాను. డెయిరీ యూనిట్ ను రుద్రవరంలో ఏర్పాటు చేసుకున్న. పాలు, పెరుగు ఇతర పదార్థాలు విక్రయిస్తున్న. నెలకు దాదాపు రూ. 15 వేల దాకా ఆదాయం వస్తుంది. నాకు అవకాశం కల్పించిన వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు.

## ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా.

**- శేషాద్రి, డీఆర్డీఓ.**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నాము. జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి కింద బ్యాంక్ ల నుంచి రుణాలు ఇప్పిస్తున్నాము.

## ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలి.

**- సందీప్ కుమార్ ఝా, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల.**



ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అర్హులైన మహిళలందరూ ఒక ప్రణాళిక తో, మార్కెట్ డిమాండ్ ననుసరించి ఈ పథకాన్ని వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలి. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వయం సమృద్ధి సాధించాలి.

## మహిళలకు మంచి అవకాశం.

**-ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ.**



మహిళామణులు ఆర్థికంగా రాణించేలా.. వృద్ధిలోకి వచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుంది. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చాలా మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి.

# ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలి

## - జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పట్టణ ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పనుల వసూలు, ఎల్ఆర్ఎస్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగిత్యాల పట్టణంలో అత్యధికంగా పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్ లను సందర్శించి, రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.ఈనెల 31 వరకు ఉన్న గడువులో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నాం గడువు లోపల అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలి, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుడికి ఇంటి పన్ను బకాయిదారునికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం %-% 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 100% పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు.

# సమాజంలో ముస్లింలు కూడా పెద్ద పాత్రధారులే

## - ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

మంథని పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్లా అందరిని సుఖంగా చూడాలని వారు చేస్తున్న ప్రార్ధనలో భాగంగానే ఈరోజు మొత్తం మనం భారతదేశానికి సంబంధించి ఒక సమీకృత విధానంలో సెక్యులర్ భావాలతో నడుస్తున్నామని, మన సమాజంలో ముస్లింలు కూడా పెద్ద పాత్రధరులని అన్నారు .ఈ సంవత్సరం మా ప్రభుత్వం ఎప్పుడు లేని విధంగా రూ. 3 వేల పైచిలుకు కోట్లను బడ్జెట్లో పెట్టడం జరిగిందన్నారు మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అందరికీ కూడా మేలు



చేయాలని ఎప్పుడో మూలబడ్డ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చదువుకునే యువతకి, మైనారిటీలకు స్వయం ఉపాధి పథకాలతో పాటు నాలుగు పర్సెంట్ రిజర్వేషన్లను కొనసాగిస్తున్నామన్నారు.గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, గ్రూప్ ఫోర్ కు సంబంధించి మొన్న దాదాపు వందలాది మందికి గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహిస్తే మా మైనారిటీ సోదరులకు అనేకమంది కూడా గ్రూప్ వన్ పరీక్షలు లో ఉత్తీర్ణులైనారని, గ్రూప్ ఫోర్ అధికారుల నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా మైనార్టీ ఉద్యోగాల్లో కూడా వారికి ప్రవేశం పొందడానికి ఒక అవకాశం తీసుకునే కార్యక్రమం చేశామన్నారు. ఇప్పుడు మన నియోజక వర్గం విషయానికి వస్తే నా పైన గురుతరమైన బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ లకు ఫంక్షన్ హాల్, మ్యారేజ్ హాల్,ఇండ్లు, కాంప్లెక్స్ లకు మంజూరీకై కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరి, సోదరులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అడిషనల్ కలెక్టర్ డి. వేణు, మంథని ఆర్డిఓ కె.సురేష్,ముస్లిం సోదరులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హిర ఫౌండేషన్ ద్వారా గ్రామీణ మస్జిద్ల ఇమాంలకు పండుగ బట్టలు..వంట సామగ్రి పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



మానవత్వమే అభిమతంగా హిర ఫౌండేషన్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇస్లామిక్ సాంప్రదాయ విద్యను అందించడానికి, సేవలందిస్తుందని హిర ఫౌండేషన్ కరీంనగర్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. ఆదివారం నగరంలోని రేకుర్తి శేఖాన్ నగర్ లోని మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ లో పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మారుమూల 120 పల్లెల్లో, గ్రామాల్లో (పస్మాంద్దా ఇలాఖా) మస్జిద్లలో పని చేస్తున్న ఇమామ్లకు కుటుంబ సమేతంగా నూతన దుస్తులు, నెలకు సరిపడా వంట సామాగ్రి హిర ఫౌండేషన్ ద్వారా అందించమన్నారు. గత 19 సంవత్సరాలుగా శ్రీకారం చుట్టిందన్నారు. పవిత్ర రంజాన్ మాసం దాన, ధర్మలా మాసమని, ధనికులపై పేదలకు హక్కు కల్పించిన ధర్మం ఇస్లాం మాత్రమే నన్నారు. ఈనెలలో ఉపవాస దీక్షలు పాటించే ఏవ్యక్తి కైనా మంచి నీళ్లు, ఖార్జుర, వంట సామగ్రి రూపంలో సాయం అందించే వారికి సైతం ఉపవాస దీక్షలు పాటించినంత పుణ్యం లభిస్తుందని మహానియ మహమ్మద్ ప్రవక్త సల్లం సెలవిచ్చారని చెప్పారు. ఏటా రంజాన్ మాసం సందర్భంగా, గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న మస్జిద్ ఇమాంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హిర ఫౌండేషన్ కరీంనగర్ ఈబృహత్తర కార్యక్రమాన్ని దాతల సహకారంతో చేపట్టడం, తమకు ఈ పుణ్య కార్యంలో బాగస్వామ్యులు చేయడం సంతోషాదాయకమన్నారు. హీర ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ నగర మున్సిపల్ డివిజన్లతో పాటు ఉమ్మడి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పల్లెల్లో సుమారు1400 కుటుంబాల్లో రంజాన్ వంట సామాగ్రి కిట్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ కు, పెద్ద ఎత్తున జకాత్, సదా?త్, అతియా, ఫిత్రాల రూపంలో విరాళాలు అందించి మారుమూల ప్రాంతాల్లో నివసించే పేదలకు సాయం అందించే యజ్ఞం లో బాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9346355306ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో హాఫిజ్ అహ్మద్ నియాజీ, హాఫిజ్ ఫరీదోద్దీన్, కలీం షరీఫ్, ముఖరం, రాఫె, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు బట్టల పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం, మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాపర్తి వెంకటేశం సరిత 25 సంవత్సరాల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కూలి పని చేసుకునే చిరు వ్యాపారాలు చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే మహిళలకు మరియు పురుషులకు డిస్ బౌల్స్, పిల్లలకు డ్రెస్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు, మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ ఆనూరుపు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వీఆర్ఏ వీఆర్వోల వ్యవస్థను అమలు చేస్తున్నటువంటి రెవెన్యూమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు

### - బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ

**సూర్య గన్నేరువరం**



గ్రామాలలో వీఆర్ఏ వీఆర్వోల వ్యవస్థను అమలు చేస్తున్నటువంటి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సుంకర్ల వ్యవస్థ యధావిధిగా కొనసాగించాలని మీడియా ద్వారా అదే విధంగా మీకు లెటర్ రాయడం జరిగింది. ప్రభుత్వానికి కోరడం జరిగింది దానిని దృష్టిలో పెట్టుకొని మీరు గ్రామస్థాయిలో సుంకర్ల వ్యవ స్థను మళ్లీ తీసుకొస్తున్నందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు ఇంతకు ముందున్నటువంటి కేసీఆర్ ప్రభుత్వం సుంకర్ల వ్యవస్థను సర్వనాశనం చేసి గ్రామాలలో ఉన్నటువంటి వీఆర్ఏ వీఆర్వోలను తీసివేసి గ్రామ ప్రజలకు అదేవిధంగా ప్రజాప్రతినిధులు సర్పంచులకు అందుబాటులో లేకుండా వారి ని విచ్ఛిన్నం చేసి గ్రామాలను సర్వనాశనం చేసినటువంటి చరిత్ర కేసీఆర్ ది.. అలాంటి వ్యవస్థను పునర్నిర్మాణం చేస్తున్నటువంటి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు .వీఆర్ఏ వీఆర్వో వ్యవస్థను గ్రామ ప్రజాప్రతినిధులకు అదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేకమైన జీవోలు ఏర్పాటు చేసి గతంలో ఏ విధంగా అయితే పని చేశారో అదే విధంగా వారికి విధులు ఏ షరతులు లేకుండా ఇవ్వాలి. గ్రామంలో ఏది జరిగిన ప్రభుత్వానికి ప్రజలకు ఒక మధ్యవర్తిగా ఉండి ముందుకు నడిచే విధంగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి. రెవెన్యూ పరంగా గాని గ్రామ సమస్యల పైన గాని వారికి ఎక్కువ అవగాహన ఉంటుంది కాబట్టి వెంటనే గ్రామంలో చదువుకున్నటువంటి యువకులను ఎంపిక చేసి ప్రతి గ్రామానికి ఒక వీఆర్ఏను ఒక విఆర్ఓ ను పెట్టాలి లేదు అంటే గతంలో ఉన్నటువంటి వీఆర్ఏ వీఆర్వోలను మళ్లీ వెనకకు తీసుకొని ఆ గ్రామంలో పనిచేసే విధంగా మీరు కొత్త జీవలు పాస్ చేసి గ్రామాల అభివృద్ధికి మీరు తోడ్పడాలి అని అన్నారు.

## యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలి

### - కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలని కాంగ్రెస్ నాయకుడు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ 94 వ వర్ధంతి వేడుకలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా, ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజగురు, సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత అవినీతి రహితమైన రాజకీయాల్లోకి రావాలన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకుడు

**సూర్య గన్నేరు వరం**



బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాడూరి వంశీకృష్ణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కండువా కప్పి పార్టీలోకి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు మాడుగుల రవీందర్ రెడ్డి మానకొండూర్ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు సురేష్ ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మహిళా అధ్యక్షురాలు కుటుంబ నవీన, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### - శస్త్ర చికిత్సల నిమిత్తం 100 వందమందిని తరలింపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ , మెడిసిటీ (మేడ్చల్ , ఘన్ పూర్ ) ఆధ్వర్యంలో కరీంనగర్ మండలం చమన్ పల్లి లో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది . రెండవ రోజున భారీగా ప్రజలు తరలివచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. చామనపల్లి లో జరుగుతున్న ఇట్టి ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన వైద్యులు పాల్గొని పలు రకాల వ్యాధిగ్రస్తులకు వైద్య సలహాలు సూచనలు అందించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రత అధికంగా ఉండి, శస్త్ర చికిత్స అవసరమైన రోగులకు మెరుగైన చికిత్సను అందించడానికి మెడిసిటీ ప్రధాన ఆస్పత్రికి దాదాపు 100 మందిని తరలించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మెడిసిటీ హాస్పిటల్ నిర్వాహకులు రవి కిరణ్ రెడ్డి, కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రమణారెడ్డి, మండల అధికార ప్రతినిధి ధూడం శ్రీనివాస్ , దీకొండ శ్రీనివాస్, దూడం రమేష్, మెడిసిటీ మార్కెటింగ్ టీం కుమారస్వామి, బాబు గౌడ్ ,నాగార్జున, చెరలు తదితరులు పాల్గొన్నారు..

## చొప్పదండిలో ఘనంగా పోచమ్మ బోనాలు : పాల్గొన్న మార్కెట్ చైర్మన్ మహేష్

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణ కేంద్రంలో ఆదివారం పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.మొదట ఇంటి వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు బోనాలు ఎత్తుకొని పట్టణంలోని ప్రధాన వీదుల గుండా తిరుగుతూ పోచమ్మ ఆలయానికి బయలుదేరారు. డబ్బు చప్పుళ్ళు, డీజే స్టెప్పులతో పోచమ్మ ఆలయానికి పెద్దఎత్తున మహిళ భక్తులు బయలుదేరారు.అనంతరం ఆలయానికి చేరుకొని అమ్మ వారికి బోనం, నైవేద్యాలు సమర్పించారు.ఈ వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక యువత, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ఎస్ హెచ్ గార్డెన్లో ఆదివారం ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అడ్లూరి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు. మైనార్టీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అన్ని మతాలను సమానంగా చూసే ప్రభుత్వమని తన గెలుపులో మైనార్టీలు అండగా ఉన్నారని తెలిపారు. మైనార్టీ కార్పోరేషన్ నుండి అర్హులైన మైనార్టీ సోదర సోదరీమణులకు రుణాలను అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య, డిప్యూటీ తాసిల్దార్ సుమన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు

**- ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**- త్రాగు నీటి కోసం ప్రణాళిక రూపొందించాలి - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**

అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని శాఖ పరమైన చర్యలు ఉంటాయాని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఆరు మండలాల అధికారులతో వేసవికాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్రాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది సమన్వయంతో పనిచేసి త్రాగునీటి ఎద్దడి




రాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరం ఉన్నచోట బావుల త్రవ్వకం, బోర్ వెల్స్ వేయించడం, నూతన పైప్ లైన్లు వేయడం, గేట్ వాల్వులు, పైప్ లైన్లో మరమ్మత్తు చేయడం, బోర్ల ఫ్లషింగ్ వంటి వాటిని పూర్తి చేయడానికి నివేదికను తయారు చేయాలన్నారు. గ్రామాల్లో చిన్ని సమస్య ఉన్న గుర్తించి నివేదిక తయారు చేయాలన్నారు. మిషన్ భగీరథ పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నానా హంగామా చేసి, 40 వేల కోట్లు ఖర్చు చేసినా పూర్తిగా నీటిని సరఫరా చేయలేదన్నారు. తాగునీటి ఎద్దడిని తీర్చడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన వారిని గుర్తించాలన్నారు. అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలి. కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలతో తపాలా శాఖ ప్రైవేటీకరణ

**- 8 వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలి - అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం**

**సూర్య, హుజురాబాద్**

అనాదిగా దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సేవలు అందిస్తున్న తపాలా శాఖను కేంద్ర ప్రభుత్వం తన విధానాలతో ప్రైవేటీకరణ చేస్తుందని అఖిల భారత తపాలా శాఖ సంఘం నాయకులు గ్రూప్-సి అధ్యక్షులు యు.మహేందర్, కార్యదర్శి పి.శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో అఖిల భారత తపాలా సంఘం గ్రూప్-సి, పోస్ట్ మెన్, యంటిఎస్‌ల ద్వైవార్షిక సమావేశం జరిగాయి. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ తపాలా శాఖ ని ప్రైవేటీకరణ చేసే ప్రక్రియని వేగవంతం చేస్తుందని అన్నారు. తపాలా శాఖ ఒక్కటే కాకుండా ప్రభుత్వ సంస్థలను ప్రజలకి దూరం చేసి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా తప్పించుకునే




ప్రయత్నం చేస్తుందని అన్నారు. నిరంతరం ఉద్యోగుల శ్రేయస్సుకై పోరాడే ఎన్ఎఫ్పిఈ సంఘ గుర్తింపుని నిబంధనలకు విరుద్ధంగా రద్దు చేసి తపాలా సంస్థని 6 శాఖలుగా విచ్ఛిన్నం చేసిందని అన్నారు. ప్రస్తుత తరుణంలో తపాలా శాఖ యొక్క అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్రలు పన్నుతున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్రతి ఒక్క సభ్యుడు కంకణబద్దులై మరింత ఉత్సాహంతో యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనాలని కోరారు. 8వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

**- నూతన కార్యవర్గ ఏర్పాటు...**

తపాలా శాఖ పి3 అధ్యక్షులుగా పోలు రవి కుమార్, కార్యదర్శిగా జక్కు రజనీకాంత్, కోశాధికారిగా చిలుకమర్రి ప్రవీణ్‌లు ఎన్నికయ్యారు. పి4 అధ్యక్షులుగా ఆకినపల్లి రంజిత్, కార్యదర్శిగా సంకటి హరీష్, కోశాధికారిగా ఆడెపు రవి కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రిటైర్డ్ నాయకులు సమ్మయ్య, రామస్వామి, సాంబశివ రెడ్డి, కొంరెల్లి, ఉద్యోగులు ప్రభాకర్, రాజమౌళి, గోపికిషన్, చంద్రమోహన్, పత్తి అమర్నాథ్ రెడ్డి, ఆంజనేయులు, శ్రావణ్, వేణు గోపాల్, రాజ్ కుమార్, శ్రీనివాస్, రాజు, సత్యం, స్వామి, శివాజీ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

**సూర్య-మానకొండూర్**



మండలంలోని రంగపేట గ్రామంలోని ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సిసి రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి 25 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీసీరోడ్డుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న ప్రతి వడ లో సీసీ రోడ్డులు నిర్మించి గ్రామాన్ని మరింత అభివృది పరిచ్చేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రెడిమి శ్రీనివాస్ రెడ్డి, మరేళ్ల నాగిరెడ్డి, గోపు శ్రీనివాస్, వావిల శ్రీనివాస్ రెడ్డి, గుడాల మహేందర్ గౌడ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, చంద్ తదితరులు ఉన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

**సూర్య-మానకొండూర్**



మానకొండూరు మండలం ఊటూ ర్ గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు ఘనంగా జరి గాయి. ఈ వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారా యణ బోనం నెత్తిన ఎత్తుకొని కాసేపు మహిళలతో కలిసి నడిచారు. మహిళలు ఇంటి నుండి బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామంలోని వీధుల గుండా కుటుంబంలోని పిల్లలు, పెద్దలు, మహిళలు, యువకులు కలిసి ఊరేగింపుగా డప్పు చప్పులతో పోచమ్మ ఆలయానికి చేరుకొని చల్లంగా చూడమ్మా పోచమ్మ తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, గోపు మమత-శ్రీనివాస్ రెడ్డి, కె.భూమిరెడ్డి, సునీల్ గౌడ్, కె.కొండల్ రెడ్డి, దేవందర్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు ఉన్నారు.

## గీత కార్మికులకు రంజిత్ గౌడ్ సేవలు అభినందనీయం

**సూర్య జమ్మికుంట**

గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ గౌడ కులస్తుల అభ్యున్నతికి పాటుపడుతున్న గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ సేవలు ప్రశంసనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గండి రంజిత్ కుమార్ గౌడ్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే



ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి గౌడ కులస్తులకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ సహాయ సహకారాలు అందించడమే కాకుండా గౌడ కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రంజిత్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం సాంబయ్య పల్లె గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కట్టెకోల మహంకాళి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు పేరుక శ్రీనివాస్, కాల్వ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం స్వాతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప మహనీయులు భగత్ సింగ్ అని, ఆయన చూపిన బాటలో యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు దొమ్మాటి వేణుగోపాల్, రాంపెల్లి రోహిత్, నాయకులు వంశీ, రాజు, మణి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరె కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ఆరే కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు, నైవేద్యాన్ని సమర్పించారు. ఓడి బియ్యం శివసత్తుల పుణకాలతో డప్పు చప్పులతో ఊరేగింపుతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లెలా చూడాలని తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరె కులం సంఘ నాయకులు తిప్పారపు వీరన్న, ఇంగ్లె లక్ష్మయ్య, ఎరబాటి కృష్ణ, గారంపల్లి ఆగయ్య, ఇంగ్లె రామారావు, కిషన్ రావు, లక్ష్మయ్య, సంతాజి, రవి తదితరులు పాల్గొన్నారు.

## 2014-16 ఇంటర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య-చొప్పదండి**



చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2014-16 ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులు ఐలయ్య, రాజమౌళి, శరత్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిట్టల నాగరాజు ఆర్మీ, పెద్ది శ్రీను, కళ్యాణ్, రాజశేఖర్, మహేష్, ప్రమోద్ శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య మంథని**



మంథని రోషిణీ డిగ్రీ కళాశాలలో 2007-2010 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆదివారం మంథని బిఎస్ బంకేట్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని చేపట్టారు. తమకు చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. చాలా సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ఖని' లో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

## - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు -కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి

సూర్య-గోదావరిఖని

రామగుండం నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమతుల్యం చేసుకుంటూ ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని తాజా మాజీ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ప్రధాన చౌరసాలో రాజ్ ఠాకూర్‌పై కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేసీఆర్ దిష్టిబొమ్మను ఇక్కడి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహంకాళి స్వామి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పరితపించే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను టార్గెట్ చేస్తూ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే ఎవరైనా, ఎంతటి వారైనా ఊరుకునేది లేదని, ప్రజలే వారికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన సాగుతుండడంతో జీర్ణించుకోలేక కేసీఆర్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాణ్యత లేకుం



డా కాళేశ్వరం ప్రాజెక్టును కట్టడం ద్వారానే నేడు గోదావరి నది ఎండిపోవడానికి కారణమనే విషయాన్ని కప్పిపుచ్చేందుకు గోదావరి తల్లి కన్నీటి గోస అంటూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర చేపట్టడం హాస్యాస్పదమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక రంగానికి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పెనుభారంగా మారే ప్రమాదం ఉందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులకు, ప్రజలకు సాగు, తాగునీరు సరఫరా చేసినందుకు రాబడిని పొందే నిబంధనలేమీ లేవని కాగ్ తన నివేదికలో పేర్కొనడం జరిగిందని, దీంతో ప్రాజెక్టుకు తీసుకున్న రుణాన్ని వడ్డీ సహా తిరిగి చెల్లించడానికి, నిర్వహణ వ్యయం కలిపి మొత్తం రూ.2.66 లక్షల కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వమే రాబోయే 12 ఏళ్లలో భరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది నిజం కాదా అని మహంకాళి స్వామి ప్రశ్నించారు. వాస్తవాలను దాచి పెడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను బదనాం చేసే ఆలోచనలో కేసీఆర్ ఉన్నాడని అన్నారు. వాస్తవాలను తెలంగాణ ప్రజలు గమనించాలని ఆయన కోరారు. రామగుండం నియోజకవర్గాన్ని దాదాపు రూ.500 కోట్ల నిధులతో అభివృద్ధికి చిరునామాగా మార్చి ఎందుకు ప్రణాళిక అబద్ధంగా ముందుకు వెళుతున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై చేస్తున్న తప్పుడు ఆరోపణలు ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్.ఎస్.యు.ఐ కార్పొరేషన్ అధ్యక్షుడు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, తాజా మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు, కాల్వ లింగస్వామి, ఎండీ.ముస్తఫా, గట్ల రమేష్, తాళ్లపెల్లి యుగేందర్, తిప్పరపు శ్రీనివాస్, గుండేటి రాజేష్, పెండ్యాల మహేష్, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, బాలరాజ్ కుమార్, చుక్కల శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, మారెల్లి రాజిరెడ్డి, కొప్పుల శంకర్, కౌటం సతీష్, మెంటం ఉదయ్ రాజ్, కల్వల రంజిత్, కుడిదెల శివ, మాలెం మధు, చొప్పరి శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, గుమ్మడి రవి,మీసాల సతీష్, దాసరి ఉమా రాణి సాంబమూర్తి, ఫయాజ్ తదితరులతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాకవి, రచయిత సత్యం గౌడ్‌కు జాతీయ స్థాయి ఉత్తమ సేవ పురస్కారం

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రజాకవి, రచయిత నాగుల సత్యం గౌడ్ ను జాతీయ స్థాయి తెలుగు, వెలుగు సాహితీ వేదిక జాతీయ స్థాయి ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేసింది. రాబోయే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి పురస్కారాలను ఎంపిక చేసింది. సామాజిక సేవలు, రచనలు, ఆధ్యాత్మిక బోధనలలో సత్యం గౌడ్ ప్రతిభను గుర్తించి అవార్డుకి ఎంపిక చేసింది. ఆదివారం హుస్నాబాద్ లో సత్యం గౌడ్ కు శాలువాతో సత్కరించి ఉత్తమ సేవ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీవి, సినీ నటులు, కవి, రచయిత ఆర్ఎస్ నంద, సంస్థ గౌరవ అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు ఎండకుండా కాపాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సూర్య జమ్మికుంట



వేసవికాలంలో రైతులు పండించిన పంటలను ఎండిపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా కాపాడుతున్నదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబుల సహకారంతో ఎల్ఎండి డ్యాం నుండి మానేరు వాగుకు నీరు విడుదల చేసినట్లు తెలిపారు నీటి విడుదల వల్ల మానేరు నదిలో ఉన్న చెక్ డ్యామ్‌లు నిండి జమ్మికుంట మండలంతో పాటు వీణవంక మానకొండూరు మండలాలలో మానేరు పరిసర ప్రాంతాల పంటలన్నింటికీ సాగునీరు అందుతుందని తెలిపారు.చెక్ డ్యామ్‌ల నుండి రైతులు పండించిన పంట పొలాలకు మానేరు వాటర్ అందించి రైతులు నష్టపోకుండా వారి పంట పొలాలు ఎండి పోకుండా చేసి వారి పంట పొలాలకు నీరు అందించిన రైతుల కష్టం తెలిసిన రైతుల పక్షాన ఉన్న జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు,ఎమ్మెల్యే సత్యనారాయణకు, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు, ప్రణవ్ బాబుకు, రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు

## భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత

**- కేసు నమోదు**

సూర్య, వీణవంక



భారీగా డిసిఎం వ్యాన్‌లో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని, నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో ఉదయం రెడ్డిపల్లి హైస్కూల్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కరీంనగర్ వైపు నుండి వస్తున్న టిఎస్ 02 యుడి 1582 గల డిసిఎం వ్యాన్ ను ఆపి పరిశీలించగా దానిలో 250 ప్లాస్టిక్ సంచుల పిడిఎస్ బియ్యం దొరికాయి. ఈ బియ్యం 120 క్వింటాల్ లు కలవని, డ్రైవర్ గద్దల రవి వర్మ హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామం, తాడెం రమేష్ జమ్మికుంట గ్రామంగా పోలీసులు గుర్తించారు. కావున పిడిఎస్ బియ్యం, సదరు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తోట తిరుపతి పేర్కొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

సూర్య సిరిసిల్ల టౌన్



ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ ఉద్యమ ఫోరమ్ ఆధ్వర్యంలో చేపట్టిన చైతన్య యాత్ర నేడు సిరిసిల్లకు చేరింది. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన చైతన్య యాత్ర ఆదివారం సిరిసిల్లకు చేరింది. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు పూలమాల సమర్పించి ప్లినరికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు.ఉద్యమ కారులకు 25000 పెన్షన్లను అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పై డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.లేకుంటే తెలంగాణ ఉద్యమకా రుల ఫోరం ఆధ్వర్యంలో ఏప్రిల్-21న,సికింద్రాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశం విజయవంతం చేయాలని రాష్ట్రవ్యాప్త చైతన్య యాత్ర చేపట్టడం జరిగిందన్నారు.ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల పోరం నాయకులు గోనె ఎల్లప్ప,కుసుమ విష్ణు,కొమ్మరాజుల ఐలయ్య, వెంగళ లక్ష్మణ్,వెంగళ వెంకటేష్,కొండ శంకర్,సిరిపురం గంగరాజాంతో పాటు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 94వ వర్ధంతి

సూర్య జగిత్యాల ప్రతినిధి



జగిత్యాల జిల్లా కేంద్రం లోని విక్లీబజార్‌లో గల భగత్ సింగ్ యువసేన ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి 94వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పుణుగోటి భానుతేజ, భోగ సాకేత్, బోరుగల్ల వినయ్, అనుమల్ల మారుతి, మచ్చ శ్రావణ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ...

**- కేకే మహేందర్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు....**

సూర్య గంభీరావుపేట



సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సహకారంతో గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాలకు మరిన్ని నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు, ఆదివారం శ్రీగాధ, రాజుపేట గ్రామాలలో 35 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు సీసీ రోడ్ల నిర్మాణంకు భూమి పూజ చేశారు. అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గంభీరావుపేట మండలానికి కేకే మహేందర్ రెడ్డి సహకారంతో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు ప్రారంభించామని ఇంకా నాలుగు సంవత్సరాల కాలంలో గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసి తీరుతామని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కొన్ని ఆటంకాలు కలుగుతున్నాయ న్నారు. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అదేవి ధంగా అభివృద్ధి పనులకు ఆర్థిక పరిస్థితులను బట్టి అమలు చేస్తున్నారని అన్నిటికంటే ముఖ్యంగా బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో 29% రిజర్వేషన్ల నుంచి 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింపచేయడం చారిత్రాత్మకమని అన్నారు.అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం జరుగుతున్న క్రమంలో వర్గీకరణ బిల్లును కూడా శాసనసభలో ఆమోదించడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్త శుద్ధికీ నిదర్శ నం అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు అల్లే రాజం, దిడ్డి నవీన్, దిడ్డి హరీష్, అల్లే లక్ష్మణ్,బండి సత్యం, అల్లే రమేష్, కత్తుల బాబు, అల్లే రాజ య్య, ముద్దసాని లింగం, దిడ్డి బాలరాజు, ముద్దసాని హనుమాన్లు, దిడ్డి నరసింహులు, బండి గోవర్ధన్, తార్క భరత్, బంధేల రాజు, బందేల సంజీవ్,దిడ్డి స్వామి, కోడూరు రాజు, ముడికే రాజు, దిడ్డి హరీష్ మొడికే సురేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సైకిలింగ్ పోటీలు నిర్వహించిన క్రికెట్ అసోసియేషన్ కోచ్

సూర్య గంగాధర



గంగాధర క్రికెట్ అసోసియేషన్ కోచ్ గంట విజయ్ ఆధ్వర్యంలో గెట్ ఫిట్ గంగాధర 2 k సైక్లింగ్ కంపిటేషన్ పోటీలను ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద సైక్లింగ్ పోటీలను ప్రారంభించగా, దాదాపు 25 మంది యువ క్రీడాకారులు 9 సంవత్సరాల నుండి వయస్సు గల 14 సంవత్సరాల వయస్సు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడు ఠాగూర్ తో కలసి మాట్లాడుతూ గంజాయి మద్యపానం దూరంగా ఉండాలని,చెడు మార్గంలో నడవకుండా మంచి మార్గంలో నడవాలన్నారు. యువత దేశ భవిష్యత్తు దేశానికీ వెన్నముక అని, మంచి మార్గంలో నడిచి అందరికి ఆదర్శంగా నివాలన్నారు.దాదాపు రెండు కిలోమీటర్లు పోటీలో పాల్గొన్నా,క్రీడాకారులకు స్థానిక నాయకులు ప్రవీణ్ రావు విజేతలకు బహుమతులు అందించారు. ఇందులో మొదటి బహుమతి పొందిన మనీష్, రెండో బహుమతి సన్నీ,మూడోవ బహుమతి వేణు, నాలుగువ బహుమతి ప్రణవ్ తేజ్‌లు నిలిచారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు రామకృష్ణ, నరేష్, లవకుమార్, ఉపేందర్, హేమంత్, క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం నాగేపల్లి నల్ల పోచమ్మ ఆలయ పూజారి మట్టలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి సోదరి కొమురక్క కు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను గ్రామానికి చెందిన రామిని గోపాల కృష్ణ ఆదివారం అందజేశారు. గోపాలకృష్ణ సోదరుడు రమేష్ స్మారకార్థం ఒంటరిగా ఉంటున్న నిరుపేదరాలైన కొమురక్కకు నిత్యావసర సరుకులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నం మణిదీప్ గౌడ్, గొల్లపల్లి నరేష్, మట్ట కుమార్, గొల్లపల్లి శ్రావణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.